
# శ్రీరామలింగేశ్వర స్వామి ఆలయంలో అభివృద్ధి, సదుపాయాలు కల్పించాలి

## మంత్రి దామోదర్ రాజనర్సింహను కలిసిన టీపీసీసీ ఉపాధ్యక్షుడు బండి రమేష్



వివరాలు 4లో..

జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ఆదివారం 30, నవంబర్ 2025 | www.prajajyothinews.com | పేజీలు :10

# దేశానికి స్వాతంత్రం గాంధీ ఇచ్చినట్లే తెలంగాణకు స్వాతంత్రం కేసీఆర్ ఇచ్చారు




బోయిన్ పల్లి,నవంబర్ 29 (ప్రజాజ్యోతి):దీక్ష దివస్ సందర్భంగా కంటోన్మెంట్ నియోజకవర్గ బోయిన్ పల్లి లోని కంటోన్మెంట్ ప్లే గ్రౌండ్ వద్ద శనివారం తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి, అనంతరం కేసీఆర్ చిత్రపటానికి ఘనంగా పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డ్ మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూదేశానికి స్వాతంత్ర్యం తెచ్చింది మహాత్మా గాంధీ అయితే, తెలంగాణకు

వివరాలు 4లో..



# అన్నా డబ్బులున్నయా..
# వడ్డీ ఎంతైనా ఓకే!

- భూమి లేదా ప్లాట్ రిజిస్ట్రేషన్ చేస్తా..
- నగదు కోసం పంచాయతీ పోటీదారుల పాట్లు..
- జిల్లాలోని 526 సర్పంచ్‌లు 4,668 వార్డులకు ఎన్నికలు



తలకొండపల్లి నవంబర్ 29 (ప్రజాజ్యోతి): అన్నా..సర్పంచ్ రిజర్వేషన్ కలిసొచ్చింది.. ఏమైనా డబ్బులున్నయా..రూ.25 లక్షల నుంచి రూ.50 లక్షల వరకు చూడు అత్యవసరమన్నా.. నేను గెలిస్తే నీవు గెలిచినట్లే' అని పంచాయతీ పోటీదారులు అప్పుల కోసం గ్రామీణ స్థాయిలో అభ్యర్థులు ఆరాటపడుతున్నారు.ఇందుకోసం

5లో..

# నేటి నుంచి చేవెళ్లలో నామినేషన్లు షురూ

- 25 గ్రామ పంచాయతీ స్థానాలు
- 218 వార్డు సభ్యుల స్థానాలకు నామినేషన్లు
- చేవెళ్ల ఎంపీడీవో హిమబిందు

వివరాలు 9లో..





# పక్కదారి పడుతున్న ఇందిరమ్మ ఇండ్లు

- అర్హులైన వారికి కాకుండా ఇష్టానుసారంగా ఇందిరమ్మ ఇండ్లు డబుల్ బెడ్రూమ్స్
- అర్హులైన పేద ప్రజలకు ఇందిరమ్మ ఇండ్లు డబల్ బెడ్ రూమ్స్ ఇవ్వాలి
- ఇప్పటివరకు ఇచ్చిన ఇందిరమ్మ ఇండ్లు డబల్ బెడ్ రూమ్ పై విచారణ జరిపించాలి

7లో..

## జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ సన్మాన సభలో రాగం నాగేందర్ యాదవ్





**శేరిలింగంపల్లి,నవంబర్ 29 (ప్రజాజ్యోతి):**అఖిల భారత యాదవ మ హాసభ తెలంగాణ రాష్ట్ర శాఖ ఆధ ర్యంలో జూబ్లీహిల్స్ నియోజకవర్గం నుండి అఖండ మెజారిటీతో శాసన సభ్యుడిగా ఎన్నికై యాదవ జాతికి కిరీటం చేర్చిన వల్లాల నవీన్ యాదవ్ కొరకు నిర్వహించిన సన్మాన మహో త్సవానికి శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొని ఎమ్మెల్యే నవీన్ యాదవ్ ని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపి అనిల్ కుమార్ యాదవ్, చిన్న శ్రీశైలం యాదవ్,ఆర్ లక్ష్మణ్ యాదవ్,రవీందర్ యాదవ్,గొర్ల యశ్వంత్ రాజ్ యాదవ్,గడ్డం రవి యాదవ్,పాములేటి యాదవ్,అఖిల భారత యాదవ మహాసభ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## శిల్పారమములో కుమారి శ్రీలేఖన భరతనాట్యప్రదర్శన



**శేరిలింగంపల్లి, నవంబర్ 29 (ప్రజాజ్యోతి):** మాదాపూర్ శిల్పారామం లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా శనివారం బెంగళూరు నుండి విచ్చేసిన భరతనాట్య కళాకారిణి కుమారి శ్రీలేఖన తన ప్రదర్శనలో భక్తరామదాసు కీర్తన, అన్నమాచార్య కీర్తన,అంబ శాంభవి,రారా రాజీవ్ లోచన అంశాలను ప్రదర్శించి మెప్పించారు. కూచిపూడి నృత్య ప్రదర్శనలో జ్యోతి రెడ్డి,జ్యోతి కళాక్షేత్రం శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శనలో శ్లోకామాల,గణపతి, రాజశ్రీశబ్దం, బృందావన తిల్లాన, మండూకాశబ్దం, దశావతార శబ్దం,తారంగం అంశాలను తారస రెడ్డి,అదితిరి ,అక్షర, హర్షిత,తనుశ్రీ,యువశ్రీ,సర్వాణి,హాదేవి, దేవాంశ,మాన్విత, మిధున,తన్మయి,జెస్విత, తార,చిన్మయి మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.

## సామాజిక సేవకుడికి దక్కిన ఫలితం

### కెన్నెడీ విశ్వవిద్యాలయం నుండి గౌరవ డాక్టరేట్ పొందిన అజిత్ సేనాపతి



**శేరిలింగంపల్లి,నవంబర్ 29 (ప్రజాజ్యోతి):** శనివారం నవీ ముంబైలో జరిగిన ది గ్రాండ్ కాన్వోకేషన్ సెర్మొనిలో,కెన్నెడీ విశ్వవిద్యాలయం నుండి సోషల్ వర్క్‌లో ఫిలాసఫీ రంగంలో డాక్టరేట్ డిగ్రీని అందుకున్న శేరిలింగంపల్లి అసెంబ్లీ బీజేపీ సీనియర్ నాయకులు అజిత్ సేనాపతి.. ఈ సందర్భంగా అజిత్ సేనాపతి మాట్లాడుతూ...గౌరవ డాక్టరేట్ అందించిన కెన్నెడీ విశ్వవిద్యాలయం వారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ఈ గౌరవ డాక్టరేట్ స్వీకరించడం నాకు చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ గౌరవం నేను ఇన్ని సంవత్సరాలుగా సామాజిక సేవ రంగంలో నేను చేసిన కృషి నుండి పొందిన ఫలం,నా ఈ సామాజిక సేవలో తనకు పూర్తి మద్దతును అందించి మరియు ఇన్ని సంవత్సరాలు నాతో పాటు నిలిచిన నా శ్రేయోభిలాషులందరికీ నేను కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు.

## మౌలిక వసతుల కల్పన కు సహకరించాలి: కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి

### - జోనల్ కమిషనర్ హేమంత్ భోర్కడే ఐ.ఏ.ఎస్ ని కోరిన గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి



**శేరిలింగంపల్లి, నవంబర్ 29 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని పలు అభివృద్ధి పనులకు నిధులు మంజూరు కొరకు శనివారం గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి జోనల్ కమిషనర్ హేమంత్ భోర్కడే ఐ.ఏ.ఎస్ ని వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం సమర్పించారు. అనంతరం జోనల్ కమిషనర్ హేమంత్ భోర్కడే తో సమావేశమై గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని రాయదుర్గం, ఖజాగుడ కుమ్మరి బస్తీ,నానక్ రామ్ గుడా,కేశవ నగర్,నేతాజీ నగర్,నల్లగండ్ల హుడా కాలనీలలో సీసీ రోడ్లు దెబ్బ తినడం వల్ల చిన్న పాటి వర్షానికి గుంతలలో నీరు నిలిచి స్థానిక ప్రజలు రాకపోకలకు ఇబ్బంది ఎదుర్కొంటున్నారని తక్షణమే నూతన రోడ్లు వేయించాలని అలాగే గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని జనాభా దృశ్య రోడ్డు వెడల్పు కూడా చేయవలసిన అవసరం ఉందని కార్పొరేటర్ జోనల్ కమిషనర్ ని కోరడం జరిగింది. గచ్చిబౌలి డివిజన్ విస్తారమైన ప్రాంతం కాబట్టి,ఇక్కడ అన్ని రాష్ట్రాల ప్రజలు నివసిస్తారని, స్థానికుల మౌలిక వసతుల కోసం తగిన నిధులు మంజూరు చేయవలసిందిగా కార్పొరేటర్ జోనల్ కమిషనర్ కి కోరడం జరిగింది. దీనికి జోనల్ కమిషనర్ హేమంత్ భోర్కడే సానుకూలంగా స్పందించి ప్రస్తావించిన పనులపై తక్షణమే అంచనా వేసి తగిన నిధుల మంజూరు కోసం చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గచ్చిబౌలి డివిజన్ మాజీ ఉపాధ్యక్షులు తిరుపతి, సీనియర్ నాయకులు రాజు,శ్రీను,గోవిందా తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ స్టేట్ ట్రేడింగ్ ఫ్రాడ్ సిండికేట్ బస్ట్యాల్ అకౌంట్ సిమ్ సప్లై రాకెట్‌లో గుట్టురట్టు

### - ఆరుగురు నిందితుల అరెస్ట్



**శేరిలింగంపల్లి, నవంబర్ 29 (ప్రజాజ్యోతి):**సైబరాబాద్ సైబర్ క్రైం పోలీసులు,బహిరంగంగా ఆన్‌లైన్ ట్రేడింగ్ స్కామ్‌లకు సహకరిస్తున్న, బ్యాంక్ అకౌంట్లు,చెక్ బుక్స్ సిమ్ కార్డులు సరఫరా చేసే ఒక వ్యవస్థీకృత సైబర్ మోసగాళ్ల నెట్‌వర్క్‌లో భాగమైన ఆరుగురిని అరెస్ట్ చేశారు. ఈ నెట్‌వర్క్ పలు రాష్ట్రాలలో కార్యకలాపాలు నిర్వహించారు. ఈ కేసు భారతీయ న్యాయ సంహిత (బిఎస్ఎన్) సెక్షన్స్ 318(4), 319(2), 336(3), 338, 340(2) ఆర్/డబ్ల్యూ సెక్షన్ 3(5) అలాగే ఐటీ యాక్ట్ 2000లోని సెక్షన్ 66–%ఐ% కింద రిజిస్టర్ చేయబడింది. మోడస్ ఆపరెండీ (నేర పద్ధతి)అప్పగించబడిన బ్యాంక్ అకౌంట్లు, సిమ్ కార్డులను నేరస్థులు ఫేక్ ట్రేడింగ్ ప్లాట్‌ఫామ్‌లను నడపడానికి ఉపయోగించారు. బాధితులకు నకిలీ లాభాల స్క్రీన్‌షాట్లు, డ్యాష్‌బోర్డ్‌లు చూపించి, భారీ మొత్తాలు మ్యూల్ అకౌంట్లలో జమ చేయించారు. ఈ అకౌంట్ల ద్వారా భారీ మొత్తాల మనీ ట్రాఫికింగ్ జరిపి, కమీషన్ ద్వారా లాభాలు పొందారు. అరెస్ట్ అయిన వ్యక్తులు..వెనిగల్ల శ్రీనివాసరావు, 52 ఏళ్లు,ఎన్.టి.ఆర్ జిల్లా, చిట్ట గణేష్, 45 ఏళ్లు, పశ్చిమ గోదావరి జిల్లా, గండ్లూరు నవీన్ కుమార్ రెడ్డి, 33 ఏళ్లు, అనంతపురం జిల్లా, సత్తూరి రాజేష్, 41 ఏళ్లు, మెడ్చల్ జిల్లా మద్దిరల్ల సుధీర్, 50 ఏళ్లు, కృష్ణా జిల్లా మొహమ్మద్ అష్రఫ్, 39 ఏళ్లు, హైదరాబాద్‌పోలీసులు తెలిపిన వివరాలు...వెనిగల్ల శ్రీనివాసరావు, చిట్ట గణేష్ బ్యాంక్ అకౌంట్లు,సిమ్ కార్డులు సేకరించేవారు. గండ్లూరు నవీన్ కుమార్ రెడ్డి అకౌంట్ హోల్డర్లను గుర్తించి, డాక్యుమెంటేషన్ నిర్వహించేవారు. సీజ్ చేసిన మొబైల్ ఫోన్ల ఫోరెన్సిక్ విశ్లేషణలో 60 చెక్ లీఫ్ ఇమేజ్‌లు,దేశవ్యాప్తంగా 400 సైబర్ ఫ్రాడ్ కేసులకు సంబంధించిన వివరాలు బయటపడ్డాయి. బాధితుల ఆర్థిక నష్టం: ?1,09,50,000/–సీజ్ చేసిన వస్తువులు. 7 మొబైల్ ఫోన్లు, 3 చెక్ బుక్స్, 11 సిమ్ కార్డులుదర్యాప్తు స్థితి. అరెస్ట్ చేసిన ఆరుగురిని పోలీస్ కస్టడీకి తీసుకుని, కేసు తదుపరి దర్యాప్తు సాగుతోంది. ఇంకా పరారీలో ఉన్న నిందితులను పట్టుకునే పనులు కొనసాగుతున్నాయి. దర్యాప్తు అధికారులు,ఈ కేసునుఇన్‌స్పెక్టర్ జి. విజయ్ కుమార్,ఇన్‌స్పెక్టర్లు దుర్గ, డి. పళవెల్లి, సందీప్,సీసీపీ ఎస్ సిబ్బంది.. ఏసీపీ (సైబర్ క్రైమ్స్) ఎ. రవీంద్ర రెడ్డి డి.ఎస్.పి పర్యవేక్షణలో,డి.సి.పి (సైబర్ క్రైమ్స్) వై.వి.ఎస్. సుదీందర్ ఆధ్వర్యంలో దర్యాప్తు చేస్తున్నారు.

## దీక్షా దివస్ కు భారీగా తరలిన బీ.ఆర్.ఎస్ శ్రేణులు

### - బైక్ ర్యాలీ తో కిక్కిరిసిన సికింద్రాబాద్ రహదారులు
### - బైక్ ర్యాలీ లో పాల్గొన్న శాసనసభ్యులు పద్మారావు గౌడ్



**సికింద్రాబాద్ నవంబర్ 29 (ప్రజా జ్యోతి ) :** తెలంగాణా రాష్ట్ర సాధనలో బీ. ఆర్. ఎస్. అధినేత కే. సీ. ఆర్. పాత్ర చిరస్మరణీయమని సికింద్రాబాద్ శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ అన్నారు. బీ. ఆర్. ఎస్. పార్టీ నాయకత్వం ఆద్వర్యంలో చేపట్టిన దీక్షా దేవాస్ ను పురస్కరించుకొని సికింద్రాబాద్ లో బీ. ఆర్. ఎస్. శ్రేణులు భారీ బైక్ ర్యాలీ నిర్వహించాయి. సితాఫలమండీ ఎం. ఎల్. ఏ. క్యాంపు కార్యాలయం నుంచి ఈ ర్యాలీని పద్మారావు గౌడ్ ప్రారంభించి, ర్యాలీ లో పాల్గొన్నారు. తెలంగాణా భవన్ కు తరలిన ఈ ర్యాలీలో పాల్గొన్న పద్మారావు గౌడ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ బీ. ఆర్. ఎస్. విధానాలే తెలంగాణా రాష్ట్రానికి శ్రీరామ రక్షగా నిలుస్తాయని అన్నారు. ప్రత్యేక రాష్ట్ర సాధన ఉద్యమంలోని అన్ని ఘట్టాల్లో తాను కూడా తన వంతు పాత్రను నిర్వర్తించానని తెలిపారు. నియోజకవర్గానికి చెందిన కార్పొరేటర్లు సామల హేమ, కంది శైలజ,లింగాని ప్రసన్న లక్ష్మి శ్రీనివాస్, రాసూరి సునీత రమేష్, యువ నేత రామేశ్వర్ గౌడ్, సమన్వయకర్త రాజ సుందర్ తదితరులు పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో మహిళా నేతలు, యువ నాయకులు కూడా పాల్గొన్న ఈ ర్యాలీ లో అడ్డగుట్ట, మెట్టుగూడ, సితఫలమాండీ, తార్నాక, బౌద్ధనగర్ మున్సిపల్ డివిజనల కు సంబంధించి వందలాది మంది కార్యకర్తలు, నాయకులు బైక్ ల పై పాల్గొన్నారు. గులాబీ జండాలు రెపరెప లడుతోండగా, ఖండువాలు వేసుకున్న కార్యకర్తలు కే సీ ఆర్, పద్మారావు గౌడ్, తెలంగాణా నినాదాలతో హోరెత్తిస్తూ ర్యాలీలో పాల్గొన్నారు. వేలాది వాహనాలు ర్యాలీలో తరలిరావడంతో సికింద్రాబాద్ లోని అన్ని రహదారులు గులాబీ మయంగా మారి పోయాయి.



# కడ్తాల్ లో ఘనంగా దీక్ష దివాస్



**తలకొండపల్లి నవంబర్ 29 (ప్రజాజ్యోతి):** కడ్తాల్ మండలలో దీక్ష దివాస్ కార్యక్రమాన్ని బీఆర్ఎస్ శ్రేణులు శనివారం ఘనంగా నిర్వహించారు.తెలంగాణ రాష్ట్ర సాధన దశ,దిశను మార్చిన అపురూప ఘట్టం దీక్షా దివస్.'తెలంగాణ వచ్చుడో.. కేసీఆర్ సచ్చుడో', 'కేసీఆర్ శవయాత్రో.. తెలంగాణ జైత్రయాత్రో' అని ప్రకటించి ఆమరణ నిరాహారదీక్ష కోసం సిద్దిపేటకు బయలుదేరి సరిగ్గా నేటికి 16 ఏండ్లు పూర్తయ్యాయి. ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా బిఆర్ఎస్ శ్రేణులు దీక్ష దివాస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కడ్తాల్ మండలంలోని బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు రామకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన దీక్ష దివాస్ కార్యక్రమానికి కడ్తాల్ మాజీ జెడ్పిటిసి లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ జర్పుల దశరథ్ నాయక్ పాల్గొని కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఎందరో అమరులయ్యారని వారి ప్రాణ త్యాగానికి ప్రతిఫలం తెలంగాణ రాష్ట్రమని తెలిపారు. తెచ్చుకున్న తెలంగాణను కాంగ్రెస్ పార్టీ, అనుభవం లేని ముఖ్యమంత్రి రాష్ట్రాన్ని భ్రష్టు పట్టిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో జరుగుతున్న అరాచకాలను ప్రజలు గమనిస్తూ ఉన్నారని ప్రస్తుతం జరగబోతున్న స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్,డైరెక్టర్ సేవ్య నాయక్ నాయకులు లాయక్ అలీ,నరసింహ,అశోక్,రామచంద్రయ్య,మహేష్,పాండు నాయక్,దాసు,యాదయ్య,నాగర్జున్,కృష్ణ,జంగయ్య,రాజు,శ్రీకాంత్,సురేష్,సత్యం,రవి, వెంకటేష్,జగన్,శేఖర్,కుమార్,అంజి,కుమార్,మల్లేష్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అల్మాస్గూడ కమాన్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసే వైన్ షాప్ పర్మిషన్ రద్దు చేయాలి

**- ఎక్సైజ్ శాఖ మద్య నిషేధం అధికారి**
**- మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ కి వినతిపత్రం అందజేసిన**
**- సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు దాసరి బాబు**

**మహేశ్వరం, నవంబర్ 29,(ప్రజా జ్యోతి)** మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండలం సిఐటియు ఆధ్వర్యంలో అల్మాస్గూడ కమాన్ దగ్గరలో ప్రశాంతి హిల్స్ మెయిన్ రోడ్డు వద్ద నూతనంగా వైన్ షాప్ కొరకు మరమ్మత్తులు చేస్తున్నారని వెంటనే వైన్ షాప్ పర్మిషన్ రద్దు చేయాలని ఎక్సైజ్ శాఖ మద్య నిషేధం అధికారికి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ కి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు దాసరి బాబు మాట్లాడుతూ వైన్ షాప్ ఏర్పాటు చేసే పరిసర ప్రాంతమంతా సిర్లాహిల్స్ కాలనీ, ప్రశాంతి హిల్స్, కాలనీ, సాయి బాలాజీ టౌన్ షిప్, ప్రగతి హిల్స్, మీర్ పేట పరిసర ప్రాంతమంతా వైన్ షాప్ వల్ల చెడు కార్యక్రమాలకు దోహదం చేసే విధంగా వైన్ షాప్ ఇక్కడ ఏర్పడడం మూలంగా యువత చెడిపోవడానికి అదేవిధంగా ఇక్కడ ఉన్నటువంటి రోడ్లు ఇరుకుగా ఉండడం వల్ల రోడ్డు ప్రమాదాలు గురై అవకాశం ఉందని చుట్టూ దేవాలయాలు



చర్చిలు అంబేద్కర్ పార్క్ ఇవన్నీ ఉండడం వల్ల ఇక్కడున్న ప్రజలకు వైన్ షాప్ ఏర్పడితే కాలనీవాసులకు, మహిళలకు, చిన్నపిల్లలకు ఇబ్బందిగా పరిగణించే అవకాశం ఉన్నందున వెంటనే ఇక్కడ ఏర్పాటు చేయబోయే వైన్ షాప్ పర్మిషన్ ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. గతంలో ఇక్కడ వైన్ షాపు ఉన్నది అనేక సంఘటనలు చోటు చేసుకోవడంలో తీసివేయడం జరిగింది. మళ్లీ రీఓపెన్ చేయడం సరైనది కాదని పర్మిషన్ను రద్దు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో శివ, నీలం వెంకయ్య, దన్నోజు మల్లికార్జున్, లక్ష్మారెడ్డి, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



**తలకొండపల్లి నవంబర్29 (ప్రజాజ్యోతి):** తలకొండపల్లి మండలంలోని రాంపూర్ గ్రామపంచాయతీలో గల సంగాయిపల్లి గ్రామానికి చెందిన తాడెం గీత గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శనివారం అకస్మాత్తుగా పరమపదించడం జరిగింది. సంగాయిపల్లి గ్రామ బిఆర్ఎస్ నాయకులు పబ్బ సంపత్ కుమార్ ద్వారా విషయం తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మరియు మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్,తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ మృతురాలి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేస్తూ వారికి తక్షణ సహాయంగా గ్రామ బిఆర్ఎస్ నాయకుల ద్వారా రూ. 3వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో రాంపూర్ గ్రామ మాజీ ఉపసర్పంచ్ మోహన్ రెడ్డి,మాజీ ఆలయ కమిటీ చైర్మన్ వి. శ్రీశైలం యాదవ్,మాజీ ఎంపిటిసి భీమమ్మ యాదయ్య,మాజీ సర్పంచ్ మణెమ్మయాదయ్య,మాజీ హనుమాన్ టెంపుల్ చైర్మన్ సప్పిడి జానయ్య,బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు సప్పిడి ఆంజనేయులు,మాజీ వార్డు సభ్యులు మీసాల ఆంజనేయులు,గ్రామ నాయకులు నరసింహా రెడ్డి,పెంటయ్య,రామ్ రెడ్డి,యువ నాయకులు, పాండు,బోదాస్ నరసింహ,చిల్కం శేఖర్,వి. మధు,శివ,రమేష్,శశికిరణ్,రాజు,మాజీ వార్డు సభ్యులు ఉదయ్ శంకర్,అనురాధ తిరుపతయ్య,గ్రామ యువ నాయకులు పబ్బ సంపత్,పబ్బ రమేష్,బాలకృష్ణ,శ్రీకాంత్,అజయ్,కిట్టు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన బిజెపి యువ నాయకుడు

**తలకొండపల్లి నవంబర్ 29 (ప్రజాజ్యోతి):** తలకొండపల్లి మండల పరిధిలోని రాంపూర్ గ్రామనికి చెందిన బిజెపి యువ నాయకుడు తిక్కల జంగిలి శనివారం కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు కృష్ణ రెడ్డి జంగిలికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా జంగిలి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని నమ్మి శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ శ్యామ్ సుందర్ రెడ్డి,సింగిల్ విండో డైరెక్టర్ నయూమోద్దీన్,గ్రామ అధ్యక్షుడు కృష్ణ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాకి కృష్ణ,ముక్తాల నరసింహ గౌడ్,సుదర్శన్ రెడ్డి,జంగారెడ్డి,వెంకట్ రెడ్డి,బోదాసు జంగయ్య తదితరులు ఉన్నారు.



## గవర్నమెంట్ ఆదయ్య మెమోరియల్ హైస్కూల్లో హెడ్మాస్టర్ రిటైర్మెంట్ సభ



**సికింద్రాబాద్ నవంబర్ 29 (ప్రజా జ్యోతి ):** సికింద్రాబాద్లోని గవర్నమెంట్ ఆదయ్య మెమోరియల్ హైస్కూల్ హెడ్మాస్టర్ కోమట్ల నారాయణ రెడ్డి రిటైర్మెంట్ సందర్భంగా ప్రత్యేక కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా రాంగోపాల్పేట్ డివిజన్ కార్పొరే టర్ శ్రీమతి సుచిత్ర శ్రీకాంత్ ముఖ్య అతిథిగా హాజరై నారాయణ రెడ్డి దాంపత్యులను సన్మానించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ సుచిత్ర శ్రీకాంత్ మాట్లాడుతూ నారాయణ రెడ్డి 36 సంవత్సరాలపాటు విద్యారంగంలో అందించిన సేవలను ప్రశంసిస్తూ, వేలాది మంది విద్యార్థుల భవిష్యత్తు రూపుదిద్దడంలో ఆయన కీలక పాత్ర పోషించారని తెలిపారు. ఆయన అంకితభావం, క్రమశిక్షణ, గురుత్వ నిబద్ధత ప్రతి ఒక్కరికీ ఆదర్శ మని పేర్కొన్నారు. కార్యక్రమంలో మల్లేష్, గోపికిషన్, నరేంద్రపాల్, సంతోష్, అశ్విని, అమరనాథ్తో పాటు పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఓఆర్ఆర్ పై నుండి లారీ బోల్తా




**మేడ్చల్, నవంబర్ 29 (ప్రజాజ్యోతి):** హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డుపై పెను ప్రమాదం తప్పింది. శనివారం సాయంత్రం మేడ్చల్ వైపు వెళ్తున్న ఓ టాంకర్ లారీ పలు కార్లను ఢీకొడుతూ మునీరాబాద్ గ్రామం వద్ద ఔటర్ రింగ్ రోడ్డు పైనుంచి కింద పడింది. ఈ ఘటనలో లారీ ట్యాంకర్ డ్రైవర్ మృతి చెందాడు. ఘటనా స్థలానికి చేరుకున్న మేడ్చల్ పోలీసులు మృతిచెందిన ట్యాంకర్ డ్రైవర్ రామరాజు (45) గా గుర్తించారు. ఘటనపై కేసు నమోదు చేసుకొని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## తెలంగాణ ద్రోహులు చేసే దీక్ష నేడు



**తెలంగాణ జాగృతి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కప్పాటి పాండురంగారెడ్డి**

**మహేశ్వరం, నవంబర్ 29,(ప్రజా జ్యోతి)** హత్య చేసిన హంతకులే సంతాప సభ పెట్టి సంతాపం తెలిపినట్టుగా ఉందని తెలంగాణ జాగృతి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కప్పాటి పాండు రంగారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ద్రోహులు చేసే దీక్ష నేడుఅని అన్నారు. కెసిఆర్ ని అంతమొందించాలి టిఆర్ఎస్ పార్టీని ఉనికి లేకుండా చేయాలని తెలంగాణ పట్ల తెలంగాణ ఉద్యమం పట్ల, తెలంగాణ ఉద్యమకారుల పట్ల వ్యతిరేకతను, విషాన్ని నర,నరాన నింపుకొన్నోళ్లు, ఉద్యమ కారుల పట్ల కక్ష పెంచుకుని అవహేళనచేసి కుట్రలు, కుతంత్రాలు చేసి అక్రమకేసులు పెట్టించన వాళ్లు ఏనాడు జై తెలంగాణ అనిని వీళ్ళు ఈ రోజు దీక్ష దివస్ ను చేయడం కెసిర్ ని పొగడడం విడ్డూరంగా ఉందని అన్నారు.

# చైతన్య స్కూల్ లో ఫిట్ ఇండియా మూవ్మెంట్" 2కే రన్

**విద్యార్థులు ఆరోగ్యకరమైన జీవన శైలిని అవలంబించుకోవాలి**

**హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు**



**కూకట్ పల్లి, నవంబర్ 29 (ప్రజా జ్యోతి) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం, హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని శ్రీ చైతన్య స్కూల్ నిజాంపేట్ రోడ్డు బ్రాంచ్ నిర్వహించిన "ఫిట్ ఇండియా మూవ్మెంట్" 2కే రన్ కార్యక్రమానికి డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. స్కూల్ ఆవరణలో జ్యోతి ప్రజ్వలన చేసి, కిందికుంట పార్క్ వరకు జరిగిన 2కే రన్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ స్కూల్ విద్యార్థుల కోసం నిర్వహించే 2కే రన్ శారీరక ఆరోగ్యాన్ని పెంపొందించే మంచి కార్యక్రమం అని అన్నారు. విద్యార్థులు వ్యాయామానికి అలవాటు పడతారని, ఆరోగ్యకరమైన జీవనశైలిని అవలంబించడానికి ప్రేరణ పొందుతారన్నారు. అలాగే, క్రమం, క్రమశిక్షణ, జట్టుగా పనిచేయడం వంటి విలువలు నేర్చుకుంటారు. పాఠశాలలు ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా పిల్లల్లో క్రీడాస్ఫూర్తి పెంపొందించి, శారీరక%–%మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయని తెలిపారు. ఇలాంటి మంచి కార్యక్రమం పాఠశాలల్లో పిల్లల్లు, తల్లిదండ్రుల సమక్షంలో చేసిన శ్రీ చైతన్య స్కూల్ సిబ్బంది ని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో చైతన్య స్కూల్ ఏజీఎం శివరామకృష్ణ, ఆర్ ఐ పద్మజా, ఆర్ ఐ శ్రీనివాస రెడ్డి, జోనల్ కోఆర్డినేటర్ మురళి కృష్ణ, ప్రిన్సిపల్ సింధూష, డీన్ సునీల్, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో అభివృద్ధి, సదుపాయాలు కల్పించాలి

**మంత్రి దామోదర్ రాజనర్సింహను కలిసిన టీపీసీసీ ఉపాధ్యక్షుడు బండి రమేష్**



**కూకట్ పల్లి, నవంబర్ 29 (ప్రజా జ్యోతి) :** బేగంపేట్ లోగల శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయాన్ని అభివృద్ధి పరుస్తూ, భక్తులకు సదుపాయాలు కల్పించాలని టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ అన్నారు. శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయ అభివృద్ధిలో భాగంగా తెలంగాణ మంత్రుల నివాసంలో ఆరోగ్య, వైద్య, కుటుంబ సంక్షేమ సైన్స్ %& టెక్నాలజీ శాఖల మంత్రి దామోదర్ రాజనర్సింహను శనివారం టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్‌పల్లి నియోజకవర్గ ఇన్‌చార్జ్ బండి రమేష్ కలిసి మాట్లాడారు. ప్రకాశ్‌నగర్, బేగంపేట్‌లోని శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయ పునర్ అభివృద్ధి ప్రణాళికపై ఈ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా బండి రమేష్, విశాల్ సూదం తో కలిసి ఆలయ అభివృద్ధి ప్రతిపాదన పత్రాన్ని మంత్రికి సమర్పించారు. ప్రణాళికను సమీక్షించిన మంత్రి కొన్ని మార్పు చేర్పులను సూచించారు. అభివృద్ధికి అవసరమైన నిధుల కేటాయింపునకు సంబంధించి ఎండోమెంట్స్ శాఖ అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి, ఎండోమెంట్స్ మంత్రి కొండ సురేఖతో ఈ విషయంలో మాట్లాడతానని మంత్రి హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో ఆలయ అర్చకులు సదాశివం, శేఖర్ గురుస్వామి, వి. చిరంజీవి, కృష్ణరావు (బాల) తదితరులు పాల్గొన్నారు.

# మహాపడిపూజ సుదర్శన యాగంలో పాల్గొన్న మహేశ్వరం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి

**- బడంగ్ పేట మీర్పేట్ కార్పొరేషన్లల్లో కె ఎల్ ఆర్ పర్యటన**



**మహేశ్వరం, నవంబర్ 29, (ప్రజా జ్యోతి)** అయ్యప్ప స్వామి 18వ మహాపడిపూజ మహోత్సవంలో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. బడంగ్ పేట కార్పొరేషన్ నాదర్ గుల్ కు చెందిన కందికంటి మురళీ మోహన్ గౌడ్ గురుస్వామి 18వ పడిపూజను తోట యట్టరెడ్డి గార్డెన్ లో నిర్వహించారు. ఈ మహాపడి పూజకు ముఖ్య అతిథిగా హాజరై హరిహరసుడి ఆశీస్సులు కె ఎల్ ఆర్ తీసుకున్నారు. మీర్పేట్ కార్పొరేషన్ టి కె ఆర్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో జరిగిన నవగుండాత్మక, నవచండీ పూర్వక, సుదర్శన లక్ష్మీ సహిత రుద్రయాగంలో కె ఎల్ ఆర్ పాల్గొన్నారు. రాష్ట్రప్రజలు సుభిక్షంగా ఉండాలని డిసెంబర్ 8, 9 తేదీల్లో జరిగే గ్లోబల్ సమ్మిట్ కు ఎలాంటి ఆటంకాలు లేకుండా అంతర్జాతీయ పెట్టుబడులు రావాలని అమ్మవా రిని వేడుకున్నారు. ఈ సందర్భంగా టి కె ఆర్ విద్యాసంస్థల ఛైర్మన్ తీగల కృష్ణారెడ్డి, మాజీ జెడ్పీ ఛైర్ పర్సన్ తీగల అనితారెడ్డి కె ఎల్ ఆర్ ను ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కిచ్చెన్న తోపాటు మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి, రోడ్ల అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి, రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి, ఏనుగు జంగారెడ్డి, బొక్క జంగారెడ్డి, కృష్ణానాయక్ సహా పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



# దేశానికి స్వాతంత్రం గాంధీ ఇచ్చినట్లే తెలంగాణకు స్వాతంత్రం కేసీఆర్ ఇచ్చారు

**- దీక్ష దివస్ సందర్భంగా ఘనంగా పాలాభిషేకం**

**జక్కుల మహేశ్వర్ రెడ్డి**



**బోయిన్ పల్లి, నవంబర్ 29 (ప్రజాజ్యోతి):** దీక్ష దివస్ సందర్భంగా కంటోన్మెంట్ నియోజకవర్గ బోయిన్ పల్లి లోని కంటోన్మెంట్ ప్లే గ్రౌండ్ వద్ద శనివారం తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి, అనంతరం కేసీఆర్ చిత్రపటానికి ఘనంగా పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డ్ మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం తెచ్చింది మహాత్మా గాంధీ అయితే, తెలంగాణకు స్వాతంత్ర్యం తెచ్చింది బాపు కేసీఆర్. 2009 అమర నిరాహార దీక్షే తెలంగాణ రాష్ట్ర నిర్మాణానికి బాటలు వేసింది అని పేర్కొన్నారు. గత పదేళ్లలో కేసీఆర్ ప్రపంచస్థాయిలో తెలంగాణకు ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చారు. రానున్న రోజుల్లో ప్రతి తెలంగాణ పౌరుడు బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని తిరిగి తీసుకురావడానికి కృషి చేసి బంగారు తెలంగాణ సాధించాలి అని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బోర్డు మాజీ సభ్యులు జెర్రీ, లోకనాథ్, పాండు యాదవ్‌నర్సింహరావు వార్డ్%–%1 బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడుహసీన్ ఖాన్, మైనారిటీ అధ్యక్షుడు ^ఏటీ. పద్మ మహిళా అధ్యక్షురాలురామకృష్ణ,శ్రీనివాస్,మధు,బాలు రెడ్డి,రాజు ఆరీష్, ఇక్బాల్,రమేష్,నర్సింగ్,విజయ్,శ్రీధర్, చందు,జైహింద్,వెంగ్రి,సబిత,భాగ్యమ్మ ,సాయి,రిజ్వాన్,తారిక్,ఇర్ఫాన్,ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.




# కామారెడ్డి బీసీ డిక్లరేషన్ పై ఎల్బీనగర్ లో బీజేపీ నేతల ధర్నా



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** కామారెడ్డి బీసీ డిక్లరేషన్ పై సీఎం రేవంత్ రెడ్డి అనుసరిస్తున్న తీరును ప్రశ్నిస్తూ ఎల్బీనగర్ చౌరస్తాలో ఎల్బీనగర్ అసెంబ్లీ ఇంచార్జ్ సామరంగా రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో కొత్తపేట డివిజన్ కార్పొరేటర్ నాయకోటి పవన్ కుమార్ పాల్గొన్నారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తామని స్పష్టంగా ప్రకటించిన ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల తర్వాత జీవో నం. 46 తీసుకురావడం ద్వారా ఆ హామీని పక్కన పెట్టి బీసీ సమాజాన్ని మోసం చేశారు. ఈ నిర్ణయం బీసీలకు న్యాయం చేయకపోగా, సమాజ అభివృద్ధిపై నేరుగా ప్రభావం చూపుతుంది. హామీ ఇస్తే అమలు చేయాలి. ప్రజలను నమ్మించి, తరువాత మాట తప్పడం ప్రజాస్వామ్య పద్ధతి కాదు. బీసీ సమాజం ఎన్నో దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న రిజర్వేషన్ల పెంపు, రాజకీయ ప్రాతినిధ్యం, విద్య ఉద్యోగాల్లో అవకాశాలు ఇవన్నీ మాటలతో కాదు, చర్యలతో రావాలి. అందుకే బీసీలను మోసం చేసిన ఈ నిర్ణయంపై నిరసనగా, ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అని అన్నారు బీసీలకు న్యాయం చేయాలి! జీవో 46ని వెంటనే రద్దు చేయాలి! 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలి ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు చింతల సురేందర్ యాదవ్ , బొమ్మ రఘురాం నేత యాదగిరి ఎరుకల మల్లేష్ కంది శ్రీనివాస్ రెడ్డి జిల్లా, డివిజన్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అన్నా..డబ్బులున్నయా..
# వడ్డీ ఎంతైనా ఓకే!

- భూమి లేదా ప్లాట్ రిజిస్ట్రేషన్ చేస్తా..
- నగదు కోసం పంచాయతీ పోటీదారుల పాట్లు..
- జిల్లాలోని 526 సర్పంచ్‌లు 4,668 వార్డులకు ఎన్నికలు



**తలకొండపల్లి నవంబర్ 29 (ప్రజాజ్యోతి):** అన్నా..సర్పంచ్ రిజర్వేషన్ కలిసొచ్చింది.. ఏమైనా డబ్బులున్నయా..రూ.25 లక్షల నుంచి రూ.50 లక్షల వరకు చూడు అత్యవసరమన్నా.. నేను గెలిస్తే నీవు గెలిచినట్లే' అని పంచాయతీ పోటీదారులు అప్పుల కోసం గ్రామీణ స్థాయిలో అభ్యర్థులు ఆరాటపడుతున్నారు.ఇందుకోసం వ్యవసాయ భూమి,లేదా ప్లాట్లను రిజిస్ట్రేషన్ చేసేందుకు ముందుకు వస్తున్నారు. వచ్చే నెల 11, 14, 17 తేదీల్లో ఎన్నికలు నిర్వహించేందుకు ఈసీ నిర్ణయించిన నేపథ్యంలో నగదు సమకూర్చుకునే పనిలో బిజీగా ఉన్నారు.జిల్లాలోని 526 సర్పంచులు, 4,668 వార్డులకు ఎన్నికలు జరగనున్నాయి. ప్రస్తుతం సర్పంచ్‌లుగా పోటీ చేస్తున్న వారిలో చాలా వరకు స్థానికంగా రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసేవారే.రెండేళ్లుగా బిజినెస్ లేకపోవడంతో కొంత డీలా పడ్డారు.ఈక్రమంలో పలుమార్లు వాయిదా పడుతూ వచ్చిన పంచాయతీ ఎన్నికలు రానే వచ్చాయి.

**పదవులకు భలే డిమాండ్..**

మహానగరం చుట్టూ విస్తరించి ఉన్న పలు మండలాల్లోని గ్రామాల్లో సర్పంచ్ పదవులకు భలే డిమాండ్ ఉంది. వెంచర్ల ఏర్పాటు,ఇళ్ల నిర్మాణం,పరిశ్రమల కోసం పంచాయతీల అనుమతులు ఎంతో కీలకం.ఈ నేపథ్యంలో సర్పంచ్‌లుగా గెలిచిన వారికి ఎంతో కొంత ఆదాయానికి అవకాశం ఉంటుంది.దీంతో ఎన్ని డబ్బులైనా ఖర్చు చేసి, సర్పంచ్‌గా గెలవాల్సిందేనని ఆశావహులు పట్టుదలతో ఉన్నారు.వెయ్యి మంది నుంచి 2,500 మంది ఓటర్లకు పైగా ఉన్న గ్రామాల్లో సర్పంచ్‌గా పోటీ చేసేందుకు కనీసం రూ.50 లక్షల నుంచి కోటి వరకు ఖర్చవుతుందని తెలుస్తోంది.పోటీ చేసే వ్యక్తికి మంచి పేరున్నా..ఎన్ని సేవా కార్యక్రమాలు చేసినా ఎన్నికల సమయంలో పెద్ద మొత్తం డబ్బు ఖర్చు చేయనిదే గెలిచే పరిస్థితి ఉండదు.అందుకే పోటీదారులంతా అప్పుల కోసం వడ్డీ వ్యాపారుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు.ఐదు రూపాయల వడ్డీ అయినా సరే అప్పు తీసుకునేందుకు వెనకాడటం లేదు.ఇదే అదనుగా భావిస్తున్న వడ్డీ వ్యాపారులు ముందు జాగ్రత్తగా భూములు,ప్లాట్లను రిజిస్ట్రేషన్ చేయించుకుని అప్పులు ఇస్తున్నారు.రంగారెడ్డి జిల్లాలో తలకొండపల్లి,ఆమనగల్లు, కడ్తాల్, మాడ్గుల,కల్వకుర్తి మండలాల్లో ఈవ్యాపారం జోరుగా సాగుతోంది.

**రూ.2 వేల కోట్లకు పైనే ఖర్చు.!**

రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసే ఆశావహులు రూ.2 వేల కోట్లకు పైగానే ఖర్చు చేసే అవకాశం ఉంటుంది.చిన్న గ్రామంలో నాలుగు పార్టీల మద్దతుదారులు పోటీ చేస్తే రూ.2 కోట్ల వరకు ఖర్చయ్యే అవకాశం ఉంటుంది.అదే 2,500లకు పైగా ఓటర్లు ఉన్న గ్రామ పంచాయతీల్లో నలుగురైదుగురు బరిలో ఉంటే రూ.5 కోట్లకు పైగానే ఖర్చు చేసే అవకాశం ఉంటుంది.ఎస్సీ,ఎస్టీ స్థానాల్లో ఈమొత్తం కొంత తగ్గే అవకాశం ఉన్నా,జనరల్,బీసీ స్థానాల్లో అంతకు మించి పెరుగుతుంది.ఫ్యూచర్ సిటీ పరిధిలోని గ్రామాల్లో పంచాయతీ సమరం మరింత వేడిగా సాగే చాన్స్ ఉంది.

## తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ను ప్రజలు ఎప్పటికీ మర్చిపోలేరు

**- రాష్ట్రాన్ని అగ్రగామిగా ఇచ్చి తీసిన కెసిఆర్ కె దక్కుతుంది**



**కూకట్ పల్లి, నవంబర్ 29 (ప్రజా జ్యోతి) :** మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి దేశంలో అగ్రగామిగా ఘనత కేసిఆర్ కి దక్కుతుందని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. శనివారం దీక్షా దివాస్ సందర్భంగా కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఎమ్మెల్సీ నవీన్ కుమార్, కూకట్ పల్లి నియోజకవర్గ కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున మేడ్చల్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేడ్చల్ జిల్లా ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ ప్రాణాలను అడ్డుపెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన బిఆర్ఎస్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ త్యాగం తెలంగాణ ప్రజలు ఎప్పటికీ మర్చిపోలేరని, తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడమే కాకుండా అన్ని రంగాల్లో కూడా గత పదిఏళ్లలో లో రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రస్థానంలో నిలిపారని, ఎన్నో సంక్షేమ కార్యక్రమాలకు తెలంగాణ రాష్ట్రం స్పూర్తిగా మారిందన డంలో అతిశయోక్తిలేదని అన్నారు. నిరుపేద ఆడబిడ్డ పెళ్లికి కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, రైతుబంధు, రైతు బీమా వంటి గొప్ప గొప్ప పథకాలతో దేశానికే ఆదర్శంగా నిలిచారని అన్నారు.



## మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా దీక్షా దివస్ కార్యక్రమం

**కుత్బుల్లాపూర్ నవంబర్ 29(ప్రజా జ్యోతి)** బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ పిలుపు మేరకు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ఆద్వర్యంలో గండిమైసమ్మలోని జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన దీక్షా దివాస్ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి ఏమ్మెల్యే మల్లారెడ్డి , ఎమ్మెల్యేలు కేపీ వివేకానంద , మాధవరం కృష్ణా రావు , బండారి లక్ష్మా రెడ్డి , మర్రి రాజశేఖర్ రెడ్డి , ఎమ్మెల్సీ నవీన్ రావు , మల్కాజ్గిరి పార్లమెంట్ ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి , మాజీ కార్పొరేషన్ చైర్మన్ నందికంటి శ్రీధర్ మరియు జిల్లా తాజా మాజీ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేతలు తదితరులు పాల్గొన్నారు.



## నవీన్ యాదవ్ సన్మాన సభలో పాల్గొన్న ఆయాజ్ అహ్మద్ ఖాన్



**శేరిలింగంపల్లి, నవంబర్ 29 (ప్రజాజ్యోతి):** రహిమత్ నగర్ డివిజన్ జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో పనిచేసిన కాంగ్రెస్ మైనారిటీ నాయకులు ఏఐసిసి పరిశీలకులు. నూతనంగా ఎన్నికైన ఎమ్మెల్యే నవీన్ యాదవ్ కు శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి మైనార్టీ విభాగం రంగారెడ్డి జిల్లా వైస్ చైర్మన్ అయాజ్ అహ్మద్ ఖాన్, మహమ్మద్ హామిద్,హబీబ్ జాని తదితరులు పాల్గొన్నారు. అఖిల భారత యాదవ మహాసభ తెలంగాణ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో జూబ్లీహిల్స్ నియోజకవర్గం నుండి అఖండ మెజారిటీతో శాసనసభ్యుడిగా ఎన్నికై యాదవ జాతికి గౌరవ కిరీటం చేర్చిన వల్లాల నవీన్ యాదవ్ కొరకు నిర్వహించిన సన్మాన మహోత్సవానికి రంగారెడ్డి జిల్లా మైనార్టీ వైస్ చైర్మన్ ఆయాజ్ అహ్మద్ ఖాన్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ కు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా అయాజ్ అహ్మద్ ఖాన్ మాట్లాడుతూ... యూసుఫ్ గూడ రహిమత్ నగర్ డివిజన్ లో నవీన్ యాదవ్ కు భారీ మెజార్టీ వచ్చినందున ఓటు వేసిన ప్రతి ఒక్కరికి ఆయన ధన్యవాదాలు తెలిపారు.

## మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం తుమ్మ సౌజన్య కుమారికి రెండు లక్షల రూపాయల లోక్ ని అందజేసిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్ నవంబర్ 29(ప్రజా జ్యోతి)** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని కొంపల్లి మున్సిపాలిటీ, ఉమామహేశ్వరి కాలనీలో నివాసం ఉంటున్న తుమ్మ సౌజన్య కుమారి గత కొన్ని రోజుల నుండి పంజాగుట్ట నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నేపథ్యంలో వైద్యుల సూచన మేరకు మెరుగైన శాస్త్ర చికిత్స నిమిత్తం ఆర్థిక స్థోమత లేకపోవడంతో బాధితురాలు లిమాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ కలసిన అడిగిన వెంటనే రెండు లక్షల రూపాయల లోక్ మంజూరు చేపించి లబ్ధిరాలుకు అందజేయడం జరిగింది.. అనంతరం లబ్ధిరాలు రాష్ట్ర ముఖ్యమంత్రి , సహా మంత్రివర్యులకు, కూన శ్రీశైలం గౌడ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసింది.. ఈ కార్యక్రమంలో కొంపల్లి మాజీ సర్పంచ్ జిమ్మిదేవేందర్,బాలప్ప ,మోటే శ్రీనివాస్ , కూన రాఘవేందర్ గౌడ్ , కృష్ణ యాదవ్ , రాకేష్ పాటు లబ్ధిరాలు, తదితరులు పాల్గొన్నారు..

## డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ లో పౌర హక్కుల దినోత్సవం నిర్వహణ




**కుత్బుల్లాపూర్ నవంబర్ 29(ప్రజా జ్యోతి )** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం చింతల్ 128డివిజన్ శ్రీనివాస్ నగర్ కాలని డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ ఆధ్వర్యంలో పౌరహక్కుల దినోత్సవము నిర్వహించామని కాలని ప్రెసిడెంట్ ముత్యపాగ నర్సింగ్ రావ్ తెలిపారు, ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ మండల తహసీల్దార్, డిప్యూటీ తహసీల్దార్,గాజులరామారం రెవెన్యూ ఇనస్పెక్టర్, జి ఎచ్ ఏం సి అధికారులు, ఎచ్.ఏం. డబ్ల్యూ. ఎస్. ఎస్. జనరల్ మేనేజర్, ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ అధికారులు, సివిల్ సప్లైస్ అధికారులు, వివిధ శాఖల అధికారులు పాల్గొని ప్రజల హక్కుల గురించి పౌర సేవల గురించి ప్రజలకు వివరించారు,ప్రజలు వివిధ సమస్యల పై అధికారులకు వినతి పత్రం ఇచ్చారు, తహసీల్దార్ అశోక్ కుమార్ ప్రజల సమస్యలపై సానుకూలంగా స్పందించి వెంటనే పరిష్కారం అయ్యేల చర్యలు తీసుకుంటామని ప్రజలకు హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ దళిత సంఘాల మాజీ అధ్యక్షుడు జేమ్స్, ప్రేమ్ కుమార్, బుచ్చయ్య,ముత్యపాగ నర్సింగ్ రావ్, కో గోపాల్,పాండు, మేకల సత్యనారాయణ, మాజీ హెడ్ మాస్టర్ పుండరికం,మహిళ నాయకులు రాణి, తదితరులు పాల్గొన్నారు.

## న్యాయవాదుల సమస్యలపై లా సెక్రటరీకి టీజేఏఏ వినతి

**-టీజేఏఏ అధ్యక్షులు జక్కుల వంశీకృష్ణ బృందం వినతికి సానుకూలంగా స్పందించిన లా సెక్రటరీ పాపిరెడ్డి**



**హైదరాబాద్, నవంబర్ 29 (ప్రజా జ్యోతి)** : జూనియర్, సీనియర్ న్యాయవాదుల సమస్యలను ప్రభుత్వం, బార్ కౌన్సిల్ వెంటనే పరిష్కరించాలని తెలంగాణ జూనియర్ అడ్వకేట్స్ అసోసియేషన్(టీజేఏఏ) రాష్ట్ర అధ్యక్షులు, హైకోర్టు అడ్వకేట్ జక్కుల వంశీకృష్ణ డిమాండ్ చేశారు. ఈ మేరకు టీజేఏఏ ఆధ్వర్యంలోని ప్రతినిధి బృందం తెలంగాణ లా సెక్రటరీ పాపిరెడ్డికి, బార్ కౌన్సిల్ సెక్రటరీ వి.నాగలక్ష్మి లను వేర్వేరుగా కలసి వినతి పత్రం అందజేసినట్లు వంశీకృష్ణ తెలిపారు. అడ్వకేట్ వెల్ఫేర్ ఫండ్ ఫీజు తగ్గింపు, కొత్త హెల్త్ కార్డులు జారీ చేయాలని టీ.జే.ఏ.ఏ ప్రతినిధి బృందం పత్రం అందజేసింది. ప్రస్తుతం వెల్ఫేర్ ఫండ్ కోసం 36-65 ఏళ్ల న్యాయవాదులకు వయస్సు ఆధారంగా రూ.50 వేలు, రూ.75 వేల వరకు ఫీజులు నిర్ణయించడం చాలా మందికి భారంగా మారిందన్నారు. కోవిడ్-19 సమయంలో కార్యాలయాలు సరిగా పనిచేయక పోవడంతో అనేక మంది న్యాయవాదులు ఆ సమయంలో వెల్ఫేర్ ఫండ్‌కు దరఖాస్తు చేసే అవకాశం పొందలేక పోయారని అన్నారు. వెల్ఫేర్ ఫండ్ ఉద్దేశ్యం న్యాయవాదులకు కష్ట సమయంలో సహాయం చేయడం కాబట్టి, అందరికీ సులభంగా చేరేలా ఫీజులను తగ్గించాలని, వయస్సు ఆధారిత స్లాబ్ వ్యవస్థను రద్దు చేయాలని టీ.జే.ఏ.ఏ విజ్ఞప్తి చేశారు. అలాగే, న్యాయవాదుల ఆరోగ్య భద్రత కోసం కొత్త హెల్త్ కార్డులు జారీ చేయాలని కోరారు. ఇందుకు వారు సానుకూలంగా స్పందిస్తూ సమస్యల పరిష్కారానికి హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీ.జే.ఏ.ఏ స్టేట్ జనరల్ సెక్రటరీ రంగు వేణు కుమార్, నాయకులు గాజుల రమణ రెడ్డి, అల్లెం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## చేవెళ్లలో ఘనంగా దీక్ష దివాస్

**- బిఆర్ఎస్ జండా ఆవిష్కరించిన దేశమోల్ల ఆంజనేయులు**

**- ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు పంపిణీ చేసిన బిఆర్ఎస్ నాయకులు**



**చేవెళ్ల నవంబర్ 29(ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక ఘట్టమైన దీక్ష దివాస్ ను పురస్కరించుకొని చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలో మండల అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్ ఆధ్వర్యంలో షాబాద్ చౌరస్తా వద్ద బిఆర్ఎస్ జండా ఆవిష్కరణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నియోజకవర్గ మాజీ ఇంచార్జ్ దేశమోల్ల ఆంజనేయులు పాల్గొని నాయకులతో కలిసి జండా ఆవిష్కరించారు. అనంతరం చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నవంబర్ 29 తెలంగాణ చరిత్రలో ఒక చారిత్రక రోజు అని అన్నారు. స్వరాష్ట్ర సాధన కోసం ఆమరణ నిరాహార దీక్ష చేపట్టి సీఎం కేసీఆర్ రాష్ట్రాన్ని సాధించారని గుర్తు చేశారు. తెలంగాణ వచ్చుడో.. కేసీఆర్ సచ్చుడో అని తెగించి దీక్షకు బయలుదేరిన నవంబర్ 29 ని యేటా దీక్షా దివస్ గా జరుపుకుంటున్నామన్నారు. బిఆర్ఎస్ పార్టీ తెలంగాణ సాధన కోసం పుట్టి సాధించుకున్న తర్వాత తెలంగాణను అభివృద్ధి పథంలో నడిపింది కెసిఆర్ అని అన్నారు. బిఆర్ఎస్ అధికారంలో ఉన్న ప్రతిపక్షంలో ఉన్న కేసీఆర్ ఆశయాలను తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని గుండెల్లో నింపుకొని పనిచేయాలని సూచించారు. పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. అలాగే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కొరకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ బ్యాగరి నర్సింలు, మండల ఉపాధ్యక్షుడు రామా గౌడ్, చాకలి కృష్ణ, మైనార్టీ మండల అధ్యక్షుడు అబ్దుల్ గని, మండల కార్యదర్శి ఊరడి రాంప్రసాద్, రాఘవేందర్ రెడ్డి, బ్యాగరీ సుదర్శన్, ఉపేందర్ రెడ్డి, మజార్, రవికుమార్, మహేందర్ యాదవ్, మహేందర్, సుదర్శన్ రెడ్డి, కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్ మరో మారు ముఖ్యమంత్రి చేసేవరకు ప్రతి నాయకుడు, కార్యకర్త దీక్షగా పనిచేయాలి

**-: బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**



**కుత్బుల్లాపూర్ నవంబర్ 29(ప్రజా జ్యోతి)** కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధి గండి మైసమ్మ లోని మేడ్చల్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు అధ్యక్షతన నిర్వహించిన "దీక్షా దివాస్" కార్యక్రమంలో బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ పాటుగా ఎమ్మెల్సీ నవీన్ రావు, మాజీ మంత్రి, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, ఎమ్మెల్యేలు మాధవరం కృష్ణారావు, బండారి లక్ష్మారెడ్డి, మర్రి రాజశేఖర్ రెడ్డి, పార్లమెంట్ ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి, ఎంబీసీ మాజీ చైర్మన్ నందికంటి శ్రీధర్ లు పాల్గొని తెలంగాణ రాష్ట్ర సాధకులు, బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ.... అడుగడుగున అవమానాలు, వివక్షతకు గురైన ఈ ప్రాంతం ప్రత్యేక రాష్ట్ర సాధన ద్వారా ఆవిర్భవించిన తెలంగాణను పదేళ్ల కాలంలో దేశంలోనే అగ్రపథాన నిలిపిన దార్శనికులు, బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ గారన్నారు. నాడు తెలంగాణ రాష్ట్రం కోసం తమ పదవులను సైతం తృణప్రాయంగా వదిలేసిన గొప్ప నాయకులు కేసీఆర్ అని అన్నారు. తెలంగాణ రాష్ట్రం కోసం పోరాడిన తీరును, ఉద్యమ పంథాను నేటి యువతకు తెలియజేయాలన్నారు. రానున్న తెలంగాణ సార్వత్రిక ఎన్నికల్లో కేసీఆర్ మరోమారు సీఎం చేసే వరకు ప్రతీ నాయకుడు, కార్యకర్త ఒక దీక్షతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, అభిమానులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి పొంగులేటికి ఫెడరేషన్ వినతిపత్రం

**- జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించండి**

**-సమస్యలన్నీ పరిష్కరిస్తాం: మంత్రి హామీ**



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ టీడబ్ల్యూకే.ఎఫ్ రాష్ట్ర కమిటీ రాష్ట్ర సమాచార, పౌరసంబంధాలు, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని కలిసి వినతిపత్రం అందజేసింది. శనివారం హైదరాబాద్ లోని సచివాలయంలోని తన చాంబర్లో టీడబ్ల్యూజేఎఫ్ ఆర్గ్నైజింగ్ కమిటీ కన్వీనర్ పి రాంచందర్, ప్రధాన కార్యదర్శి బి. బసవపున్నయ్య ఉపాధ్యక్షులు పి రాధిక, గుడిక రఘు, బి.రాజశేఖర్, కార్యదర్శి ఈ చంద్రశేఖర్, హెచ్ఎయూజే అధ్యక్షులు బి అరుణ్ కుమార్ నాయకులు అచ్చిన ప్రశాంత్ తదితరులు మంత్రిని కలిశారు. దాదాపు గంటపాటు జర్నలిస్టుల సమస్యంపై చర్చించారు. వెంటనే అక్రిడిటేషన్ ఇవ్వాలనీ, ప్రభుత్వ ఉద్యోగుల తరహాలో కొత్త ఆరోగ్య కార్డులు అందజేయాలని విజ్ఞప్తి చేశారు. అలాగే ఇండ్లస్థలాల విషయంలో కొత్త విధానం తీసుకురావాలని మంత్రిని కోరారు. సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో ఇండ్లస్థలాల సమస్యలతో జర్నలిస్టు సంఘాలు, సీనియర్ జర్నలిస్టుతో సమావేశం నిర్వహించి పరిష్కరించాలని అన్నారు. చనిపోయిన జర్నలిస్టులకు రూ. 20 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని సూచించారు. మహిళా జర్నలిస్టులకు రాత్రి పూట పనిచేసే చోట నుంచి ఇంటివరకు రవాణా సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. దేశంలోని ఇతర రాష్ట్రాల మాదిరిగా రిటైరైన జర్నలిస్టులకు పెన్షన్ వసతిని ప్రవేశపెట్టాలని కోరారు. రాష్ట్ర, జిల్లా స్థాయి అక్రిడిటేషన్ కమిటీలు ఏర్పాటు చేయాలనీ, జర్నలిస్టులపై దాడులకు సంబంధించి అటాక్స్ కమిటీని నియమించాలని విజ్ఞప్తి చేశారు. ఇందుకు స్పందించిన మంత్రి త్వరలో జర్నలిస్టుల సంఘాలతో సమావేశం నిర్వహించి సమస్యలను పరిష్కరిస్తామని మంత్రి పొంగులేటి హామీ ఇచ్చారు. అంతకుముందు సమాచార శాఖ డైరెక్టర్ కిషోర్ బాబు అదనపు డైరెక్టర్ డిఎస్ జగన్ కు సైతం వినతిపత్రాలు అందజేశారు. అని తెలియజేశారు

# జెన్నాయి గూడ శ్రీ లక్ష్మీ నరసింహా స్వామి ఆలయ చైర్మన్ గా కోటగళ్ల రంజిత్ కుమార్ నియామకం

**- ఆలయ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తా**



**మహేశ్వరం, నవంబర్ 29,(ప్రజా జ్యోతి)** మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ మున్సిపల్ రావిర్యాల జెన్నాయి గూడ శ్రీ లక్ష్మీ నరసింహా స్వామి ఆలయ చైర్మన్ గా కోటగళ్ల రంజిత్ కుమార్" నియమితులయ్యారు. ఆలయ డైరెక్టర్లుగా జమ్మల నారాయణ రెడ్డి, సౌకుంట్ల సుప్రజా, పాశం రవీందర్, సొప్పరి దర్శన్ లను నియమిస్తూ దేవాదాయ, ధర్మాదాయ శాఖ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ గా నియముతులైన కోటగళ్ల రంజిత్ కుమార్ మాట్లాడుతూ రావిర్యాల గ్రామం జెన్నాయి గూడలో ప్రసిద్ధి గాంచిన ప్రాచీన చారిత్రాత్మక శ్రీ లక్ష్మీ నరసింహా స్వామి ఆలయం అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామన్నారు. ఆలయ డైరెక్టర్లు గ్రామ పెద్దలు ,మాజీ ప్రజా ప్రతినిధులను సమన్వయం చేసుకుంటూ ఆలయ ప్రాచుర్యాన్ని చాటి చెప్పడంతో పాటు అబి , వృద్ధికి కృషి చేస్తామన్నారు. తమ నియామకానికి సహకరించిన దేవాదాయ,ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ,ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు,మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి కిచ్చెన్నగారి లక్ష్మా రెడ్డి రావిర్యాల కాంగ్రెస్ నాయకులకు ప్రత్యేక కృత్ఙతలు తెలియ జేస్తున్నామని పేర్కొన్నారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ,



**ధారూర్ నవంబర్ 29(ప్రజా జ్యోతి)**మండల పరిధిలోని నాగసముందర్ ప్రాథమిక పాఠశాలలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం వేడుకలను నిర్వహించారు. విద్యార్థులు వివిధ అంశాలను తమదైన శైలిలో బోధనోపకరణములను ఉపయోగించి విద్యార్థులకు పాఠాలు చెప్పడం జరిగింది. ఉత్తమ బోధన చేసిన వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ధారూర్ ఎస్ఐ రాఘవేందర్ పాల్గొన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాండురంగా రెడ్డి,ఉపాధ్యాయులు మొరంగపల్లి అశోక్,యాదమ్మ, అరుణ,శాంతమ్మ, అరుణ లు పాల్గొన్నారు. డిఈవో గా ఇంతియాజ్,యంఈవో గా జనార్దన్. కాంప్లెక్స్ గా సూఫియాన్. ప్రధానోపాధ్యాయులుగా సతీష్. ఉపాధ్యాయులుగా విద్యార్థులు వ్యవహరించినారు.

# బీఆర్ఎస్ ప్రభుత్వం, కాంగ్రెస్ ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమాన్ని గాలికి వదిలేసాయి

- ఎన్నికల సమయంలో కల్లబుల్లి కబుర్లు చెప్పిఎన్నికల అనంతరం పట్టించుకోవడం లేదు
- కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించిన సంక్షేమ ఫలాలను జర్నలిస్టులకు వెంటనే అమలుపరచాలి
- మహాత్మాగాంధీ విగ్రహం వద్ద జర్నలిస్ట్ మహా ధర్నా కర పత్రాన్ని ఆవిష్కరించిన జర్నలిస్టులు
- జర్నలిస్టుల హక్కుల కోసం డిసెంబర్ 3న చేపట్టనున్న మహాధర్నను విజయవంతం చేయాలి
- పిలుపునిచ్చిన మేడ్చల్ జిల్లా టీయూడబ్ల్యూజే(ఐజేయూ) అధ్యక్షుడు గడ్డమీద బాలరాజు



**కూకట్ పల్లి, నవంబర్ 29 (ప్రజా జ్యోతి) :** జర్నలిస్టుల హక్కులు, సమస్యల పరిష్కారం కోసం టీయూడబ్ల్యూజే ప్రభుత్వంతో పోరాటం చేస్తుందని టీయూడబ్ల్యూజే(ఐజేయూ) మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు గడ్డమీది బాలరాజు అన్నారు. కూకట్ పల్లి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం కేపీహెచ్బీ కాలనీ రోడ్డు నంబర్ 1లోని మహాత్మగాంధి విగ్రహం వద్ద నిర్వహించిన జర్నలిస్ట్ మహా ధర్నా కర పత్రం ఆవిష్కరణ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే(ఐజేయూ) మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు గడ్డమీది బాలరాజు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు మామిడాల రవీందర్ రెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాలరాజు మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాడిన తరువాత అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం, గత రెండు ఏళ్లుగా అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమాన్ని గాలికి వదిలేశారని ఆరోపించారు. ఎన్నికల సమయంలో జర్నలిస్టులను మచ్చిక చేసుకోవడానికి కల్లబొల్లి కబుర్లు చెబుతూ ఎన్నికల అనంతరం పట్టించుకున్న పాపాన పోవడం లేదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో జర్నలిస్టులకు ఇస్తామని ప్రకటించిన విధంగా జర్నలిస్టులకు అందవలసి హక్కులను, సంక్షేమ ఫలాలను అందించేలా చూడలని, రాష్ట్ర ప్రభుత్వం నుంచి తమకు రావలసిన హక్కుల కోసం డిసెంబర్ 3వ తేదిన సమాచార శాఖ కార్యాలయం ముందు పెద్ద మొత్తంలో ఆందోళన కార్యక్రమాన్ని చేపడుతున్నట్టు తెలిపరు. జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు, హెల్త్ కార్డులు, ఇండ్ల స్థలాలను ప్రభుత్వం వెంటనే అందజేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా క్రమశిక్షణ కమిటి కన్వీనర్ పరమేష్, కూకట్ పల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఎం.ఏ. కరీమ్, జిల్లా నాయకుడు పి. గంగరాజు, సామాల రాము, చంద్రకుమార్, హరిబాబు, కావురి ప్రవీణ్, సాగర్ రెడ్డి, రాజు, వెంకటేష్, రాకేష్, హరి, అంబటి వెంకట్, హరికృష్ణా, ఆనంద్, చంద్రకాంత్ రెడ్డి, శ్రీకాంత్, మారుతి సాగర్, సోమిరెడ్డి, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# పక్కదారి పడుతున్న ఇందిరమ్మ ఇండ్లు, డబల్ బెడ్ రూమ్

- అర్హులైన వారికి కాకుండా ఇష్టానుసారంగా ఇందిరమ్మ ఇండ్లు డబుల్ బెడ్రూమ్స్
- అర్హులైన పేద ప్రజలకు ఇందిరమ్మ ఇండ్లు డబల్ బెడ్ రూమ్స్ ఇవ్వాలి
- ఇప్పటివరకు ఇచ్చిన ఇందిరమ్మ ఇండ్లు డబల్ బెడ్ రూమ్ పై విచారణ జరిపించాలి
- తుక్కుగూడ బీజేపీ నాయకుడు బాకీ విలాస్



**మహేశ్వరం, నవంబర్ 29, (ప్రజా జ్యోతి)** ఇందిరమ్మ ఇండ్లు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు పక్కదారి పడుతున్నాయని తుక్కుగూడ బీజేపీ నాయకుడు బాకీ విలాస్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో డబల్ బెడ్ రూమ్ ఇండ్లు స్థానికేతురులకు ఇచ్చారని అప్పుడు గొడవ చేసి కోర్టుకు వెళ్లడంతో తీర్పు వచ్చిందని కానీ మళ్లీ కాంగ్రెస్ పార్టీ నాయకులు అర్హులైన పేద ప్రజలకు ఇవ్వకుండా వారికి నచ్చిన నాయకులకు ఇచ్చిన వారికే ఇందిరమ్మ ఇండ్లు, డబల్ బెడ్ రూమ్ ఎలా ఇస్తారని బాకీ విలాస్ ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కారణంగా జరుగుతుందా తెలియదు కానీ అధికారుల నిర్లక్ష్య వైఖరి స్పష్టంగా కనిపిస్తుందని తక్షణమే ఇప్పటివరకు ఇచ్చిన ఇందిరమ్మ ఇండ్లు డబల్ బెడ్ రూమ్ పై పూర్తి విచారణ జరిపించి అర్హులైన పేద ప్రజలకు ఇందిరమ్మ ఇండ్లు,డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను బాకీ విలాస్ కోరారు. అధికారులు స్పందించకుంటే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

# తెలుగు విశ్వవిద్యాలయంలో ఘనంగా దీక్ష దివాస్

- నాలుగు కోట్ల తెలంగాణ స్వరాష్ట్ర కలను సహకారం చేసింది కేసీఆర్
- తెలంగాణ తల్లి విగ్రహాన్ని రూపొందించి ఈ రాష్ట్రానికి అందించిన ఘనత కేసీఆర్ కే దక్కుతుంది
- తెలంగాణ రాష్ట్ర మాజీ కార్పొరేషన్ చైర్మన్ దూదిమెట్ల బాలరాజు



**కూకట్ పల్లి, నవంబర్ 29 (ప్రజా జ్యోతి) :** తెలుగు విశ్వవిద్యాలయంలో దీక్షా దివస్ కార్యక్రమాన్ని రాష్ట్రబిఆర్ఎస్వి రాష్ట్ర కార్యదర్శి వరికుప్పల వాసుదేవులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర సాధనకై అకుంఠిత దీక్ష, దృఢ సంకల్పం తో కేసీఆర్ చేపట్టిన దీక్షా దివస్ కార్యక్రమాన్ని స్మరించుకోవడం కోసం ఈరోజు తెలుగు విశ్వవిద్యాలయం బి ఆర్ ఎస్ వి విద్యార్థి నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. కార్యక్రమ ప్రారంభోత్సవంలో ముఖ్యఅతిథిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర మాజీ కార్పొరేషన్ చైర్మన్ దూదిమెట్ల బాలరాజు, ఇతర విద్యార్థి నాయకులు కెసిఆర్ చిత్రపటానికి అమరవీరుల స్తూపం చిత్రపటానికి పుష్పాభిషేకం చేశారు. తదనంతరం తెలంగాణ తల్లి విగ్రహ రూపశిల్పి విశ్వవిద్యాలయం అధ్యాపకులు బివిఆర్ చారి ప్రారంభం ఉపన్యాసం ఇచ్చారు. బివిఆర్ చారి మాట్లాడుతూ కిషోర్ తన ప్రాణాలను ఫణంగా పెట్టి దీక్షా దివస్ పేరుతో ఆమరణ నిరాహార దీక్షను ప్రారంభించారని, ఆ దీక్ష ఫలితంతోనే నేడు తెలంగాణ స్వరాష్ట్రం సాధ్యమైందని, అదేవిధంగా తెలంగాణ తల్లి విగ్రహ రూపశిల్పనకు కేసీఆర్ సలహా సూచనల మేరకు స్వయంగా తెలంగాణ తల్లి విగ్రహాన్ని రూపొందించి ఈ రాష్ట్రానికి అందించాలని వారు గుర్తు చేసుకున్నారు. ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ కార్పొరేషన్ చైర్మన్ దూదిమెట్ల బాలరాజు మాట్లాడుతూ కేసీఆర్ 60 ఏళ్ల తెలంగాణ ఆకాంక్షను అకుంఠిత దీక్ష పట్టుదలతో పట్టు విడవకుండా కేసీఆర్ చచ్చుడో తెలంగాణ వచ్చుడో అనే నినాదంతో 2009 నవంబర్ 29 నాడు దీక్షా దివస్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ దీక్ష దివస్ కార్యక్రమం మొదటినుంచి ఉమ్మడి ఆంధ్ర పాలకులు అడ్డంకులు సృష్టించిన అకుంఠిత దీక్షతో పట్టు విడవకుండా ఆమరుణ నిరాహార దీక్షను కొనసాగించడంతో, విద్యార్థి నాయకుల ఆత్మబలిదానంతో ఢిల్లీ పెద్దలు దిగొచ్చి తెలంగాణ రాష్ట్ర ప్రకటనను చేశారని తెలిపారు. నాలాంటి విద్యార్థి నాయకులు లాటి దెబ్బలు లెక్కచేయకుండా ఆనాడు కెసిఆర్ ఆమరణ నిరాహార దీక్ష కు మద్దతుగా నిలిచామని గుర్తు చేసుకున్నారు. సభాధ్యక్షత వహించిన బిఆర్ఎస్వి రాష్ట్ర కార్యదర్శి వరికుప్పల వాసు మాట్లాడుతూ తెలుగు విశ్వవిద్యాలయంలో దీక్ష దివస్ కార్యక్రమం జరుపుకోవడం గర్వంగా ఉందని ఈ దీక్ష దివస్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన దుధిమెట్ల బాలరాజు యాదవ్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## సైబర్ క్రైమ్ పై అవగాహన కార్యక్రమం



**బోయిన్‌పల్లి ,నవంబర్ 29. (ప్రజా జ్యోతి):** ఓల్డ్ బోయిన్‌పల్లి గంగపుత్ర సంఘం కమిటీ హాల్లో శనివారం సైబర్ క్రైమ్ పై అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. సిటీ పోలీస్ కమిషనర్ సంజనార్ ఆదేశాల మేరకు బోయిన్‌పల్లి సీఐ తిరుపతి రాజు, ఎస్సై గణేష్‌గౌడ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. సైబర్ మోసాలు, ఫిషింగ్, ఆన్‌లైన్ ఫ్రాడ్‌లు, ఫేక్ కస్టమర్‌కేర్ నంబర్లు, సోషల్ మీడియా దుర్వినియోగం వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ అధికారులు విలువైన సూచనలు అందించారు. ఈ కార్యక్రమానికి కాలనీ వాసులు, యువత భారీ సంఖ్యలో హాజరై స్పందించారు. కార్యక్రమంలో బోయిన్‌పల్లి డీఐ ఆనంద్ బాబు, ఎస్సైలు అవినీష్ బాబు, నందిని కిరణ్ బోయిన్‌పల్లి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పెద్ద తుప్పర గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా సుమలత రాజు యాదవ్ నామినేషన్ దాఖలు



రాజేంద్రనగర్, నవంబర్ 29 (ప్రజా జ్యోతి) గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికల నామినేషన్ ప్రక్రియను భాగంగా రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం పెద్ద తుప్పర గ్రామ సర్పంచ్ పదవికి బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిగా సుమలత రాజు యాదవ్ శనివారం బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు దిద్యాల శ్రీనివాస్ తో కలిసి తన నామినేషన్ పత్రాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారికి అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామంలో టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడే మాజీ ఎంపీపీ దిద్యాల జయమ్మ శ్రీనివాస్ ఆధ్వర్యంలో అభివృద్ధి చెందిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండు సంవత్సరాలు అయినా గ్రామంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదన్నారు. మాజీ ఎంపీపీ జయంమ్మ శ్రీనివాస్ మద్దతుతో సర్పంచ్ బరిలో నిలవడం జరిగిందన్నారు. గ్రామంలోని ప్రతి ఒక్కరి మద్దతు తమకే ఉందని సర్పంచిగా గెలవడం ఖాయమన్నారు. సర్పంచిగా గెలిచిన వెంబడె గ్రామంలో మిగిలి ఉన్న అభివృద్ధి పనులన్నింటిని పూర్తి చేస్తామన్నారు.

## రక్తదానం చేసి మానవత్వం చాటిన శ్రీపాద పంతులు



**చేవెళ్ల నవంబర్ 29(ప్రజా జ్యోతి):** చేవెళ్ల గ్రామానికి చెందిన శ్రీపాద పంత లు రక్తదానం చేసి మానవత్వం చాటారు. దోమ మండలం మోత్కూరు గ్రామానికి చెందిన పద్మమ్మ అనే మహిళ చేవెళ్ల పట్టణ కేంద్రంలోని పట్నం మహేందర్ రెడ్డి ఆసుపత్రి లో చికిత్స పొం దుతు న్నారు. శనివారం గొంతు ఆపరేషన్ ఉండగా బి పాజిటివ్ రక్తం అవస రమైంది. విషయం తె లుసుకున్న చేవెళ్ల గ్రామానికి చెందిన శ్రీపాద పంతులు మహేందర్ రెడ్డి ఆసుపత్రికి వెళ్లి రక్తదానం చేసి మానవత్వం చాటాడు. అత్యవసర సమయంలో రక్తదానం చేసి ఆదుకున్న పంతులును వైద్యులు అభినందించారు. రక్తదానం ప్రాణదానం తో సమానం అని తెలిపారు. ఆపత్కర పరిస్థితులను ప్రతి ఒక్కరు రక్తదానం చేసి ఆపదలో ఉన్న వారిని ఆదుకోవాలని శ్రీపాద పంతులు సూచించారు.

# మదనపల్లి కొత్త తండా సర్పంచ్ అభ్యర్థిగా నీలా దేవనాయక్ నామినేషన్ దాఖలు

**రాజేంద్రనగర్, నవంబర్ 29 (ప్రజా జ్యోతి)** రాష్ట్రంలో గ్రామపంచాయతీ ఎన్నికలకు నగారా మోగడంతో నామినేషన్ల ప్రక్రియలో ప్రారంభమైంది దీనిలో భాగంగానే శనివారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం మదనపల్లి కొత్త తాండ గ్రామ పంచాయతీ కాంగ్రెస్ పార్టీ మద్దతుతో సర్పంచ్ కొర్ర నీల దేవా నాయక్ తన నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారికి అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామ ప్రజల మద్దతుతో మరోసారి సర్పంచిగా గెలవడం ఖాయమన్నారు. గత ఐదేళ్లు సర్పంచ్ గా ఉండి మదనపల్లి కొత్త తండా గ్రామ ని అన్ని విధాల ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సహకారంతో గ్రామంలో సిసి రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, తాగునీటి సమస్య లేకుండా పైపులైన్లు వేయడం, స్మశాన వాటిక నిర్మాణం, పాఠశాల అదనపు తరగతుల నిర్మాణాలు చేయడం జరిగిందన్నారు. ప్రజలకు ఎలాంటి సమస్య ఉన్న నిత్యం అందుబాటులో ఉండి సేవ చేయడం లక్ష్యంగా పనిచేస్తున్నాను అన్నారు. మరోసారి సర్పంచిగా గెలిపిస్తే గ్రామాన్ని మండలంలోని ఆదర్శ గ్రామంగా అభివృద్ధి చేస్తానన్నారు.



# సుల్తాన్‌పల్లి కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా ఎల్గని ప్రభాకర్ గౌడ్ నామినేషన్ దాఖలు



**రాజేంద్రనగర్, నవంబర్ 29 (ప్రజా జ్యోతి)** గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికలు నామినేషన్ ప్రక్రియలు భాగంగా రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం సుల్తాన్ పల్లి గ్రామ సర్పంచ్ పదవికి కాంగ్రెస్ పార్టీ మద్దతు తెలిపిన ఎలుకని ప్రభాకర్ గౌడ్ శనివారం తన నామినేషన్ పత్రాలను సుల్తాన్ పల్లి మాజీ సర్పంచ్ దండు ఇస్తారితో కలిసి ఎన్నికల రిటర్నింగ్ అధికారికి అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా ప్రజల మధ్య ఉంటూ గ్రామం అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్నానన్నారు. గ్రామంలోని సమస్యలను దగ్గరగా తెలుసుకుంటూ, ప్రతి కుటుంబం వద్ద ఉండి ప్రజల విశ్వాసాన్ని పొందిన నాయకుడిగా నిలిచారు. విద్య, రహదారులు, త్రాగునీరు, యువత అభివృద్ధి, ప్రజల సంక్షేమం కృషి చేయడం జరుగుతుందిని అన్నారు. నామినేషన్ వేయడానికి గ్రామ పెద్దలు, యువత, మహిళల మద్దతు సంపూర్ణంగా ఉందన్నారు. ప్రజల ప్రేమ, విశ్వాసం, మద్దతే పెద్ద బలం అని, 2సమగ్ర అభివృద్ధి, పారదర్శక సేవా భావం, నిబద్ధతతో పనిచేయగలుగుతానన్నారు. ప్రతి ఒక్కరి మద్దతుతో సర్పంచిగా గెలవడం ఖాయం అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, యువకులు, మహిళలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పెద్ద తుప్పర తాండ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా పాండు నాయక్ నామినేషన్ దాఖలు

**రాజేంద్రనగర్, నవంబర్ 29 (ప్రజా జ్యోతి)** గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికల నామినేషన్ ప్రక్రియలో భాగంగా శనివారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం పెద్దతుప్పర తాండ గ్రామంలో గ్రామపంచాయతీ కాంగ్రెస్ మద్దతుదారు సర్పంచ్ అభ్యర్థిగా గ్రామానికి చెందిన కేతావత్ పాండు నాయక్ తన నామినేషన్ పత్రాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారికి అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తనను గ్రామపంచాయతీ సర్పంచ్ గా గెలిపిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా వచ్చే అన్ని సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందే విధంగా కృషి చేస్తానన్నారు. అదేవిధంగా గ్రామ అభివృద్ధి కొరకు అహర్నిశలు కృషి చేస్తానని అన్నారు. గ్రామంలోని ప్రతి ఒక్కరూ మద్దతు తనకు సంపూర్ణంగా ఉందని తాను గ్రామ సర్పంచ్ గా గెలుపొందడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ హస్లీ రాములు నాయక్, సాత్విక్ నాయక్, గణేష్ నాయక్, లక్ష్మణ్ నాయక్, రాందాస్ నాయక్, రవి నాయక్, రామ్ నాయక్, హిర్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# ముద్ద గోని రామ్మోహన్ గౌడ్ కలిసిన మాధవ నగర్ అధ్యక్షులు గోపాల్ ముదిరాజ్



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** చంపాపేట డివిజన్ మాధవ నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన అధ్యక్షులుగా ఇటీవల ఎన్నికైన గోపాల్ ముదిరాజ్ ఎల్బీనగర్ నియోజకవర్గం సీనియర్ కాంగ్రెస్ నాయకులు ముద్ద గోని రామ్మోహన్ గౌడ్ గారిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తమ కాలనీ అభివృద్ధికి సహకారం అందించాలని ముద్దగొని రామ్మోహన్ గౌడ్ కోరారు. ఈ యొక్క కార్యక్రమంలో మాధవ నగర్ కాలనీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ప్రణీత్, ఉపాధ్యక్షులు చెన్న కృష్ణారెడ్డి లక్ష్మణ్ యాదవ్, జాయింట్ సెక్రెటరీ ఉయ్యాల యాదయ్య గౌడ్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ ముత్యాల పుష్పమ్మ, ట్రెజరర్ రమ విజయ్ సేనా రెడ్డి మొదలగు వారు పాల్గొనడం జరిగింది.

## మదనపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా మౌనిక ఆంజనేయులు నామినేషన్ దాఖలు



**రాజేంద్రనగర్, నవంబర్ 29 (ప్రజా జ్యోతి)** రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం మదన్ పల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా గ్రామ పెద్దల మద్దతుతో గ్రామానికి చెందిన కృష్ణ మోని మౌనిక ఆంజనేయులు శనివారం స్థానిక నాయకులతో కలిసి తన నామినేషన్ పత్రాలను ఎన్నికల రిటర్ నింగ్ అధికారికి అందజేశారు. నామినేషన్ కు ముందు గ్రామం నుండి పెద్ద ఎత్తున నాయకులు, మహిళలు, యువకులతో భారీగా ర్యాలీగా బయలుదేరి నామినేషన్ సెంటర్ కు వచ్చి తన అనుచరులతో కలిసి నామినేషన్ పత్రాలు అందజేశారు. గ్రామంలోని పెద్దలు, యువకులు మహిళల ప్రతి ఒక్కరి మద్దతు తనకే ఉందని తాను సర్పంచిగా గెలుపొందడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

## పెద్ద తుప్పర గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా దిద్యాల శారద యాదగిరి నామినేషన్ దాఖలు



**రాజేంద్రనగర్, నవంబర్ 29 (ప్రజా జ్యోతి)** గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికల నామినేషన్ ప్రక్రియలో భాగంగా శనివారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం పెద్దతుప్పర గ్రామంలో గ్రామపంచాయతీ కాంగ్రెస్ మద్దతుదారు సర్పంచ్ అభ్యర్థిగా గ్రామానికి చెందిన దిద్యాల శారదా యాదగిరి తన నామినేషన్ పత్రాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారికి అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తనను గ్రామపంచాయతీ సర్పంచ్ గా గెలిపిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా వచ్చే అన్ని సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందే విధంగా కృషి చేస్తానన్నారు. అదేవిధంగా గ్రామ అభివృద్ధి కొరకు అహర్నిశలు కృషి చేస్తానని అన్నారు. గ్రామంలోని ప్రతి ఒక్కరూ మద్దతు తనకు సంపూర్ణంగా ఉందని తాను గ్రామ సర్పంచ్ గా గెలుపొందడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో తెరుపల్లి రమేష్, రాములు, సురేష్, గౌస్, జంగయ్య, రాజు, శివలింగం, అంజయ్య, నారాయణ శ్రీనివాస్, శ్రీను, అజిత్ పాషా, మోసిన్ తదితరులు పాల్గొన్నారు.

## ముచ్చింతల్ సర్పంచ్ అభ్యర్థిగా కత్తుల సుభాష్ నామినేషన్ దాఖలు



**రాజేంద్రనగర్, నవంబర్ 29 (ప్రజా జ్యోతి)** రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం ముచ్చింతల్ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా బిజెపి పార్టీ మద్దతు తెలిపిన గ్రామానికి చెందిన కత్తుల సుభాష్ శనివారం ముచ్చింతల మాజీ సర్పంచ్ చంద్రయ్యతో కలిసి తన నామినేషన్ పత్రాలను ఎన్నికల రిటర్ నింగ్ అధికారికి అందజేశారు.

నామినేషన్ కు ముందు ముచ్చింతల్ గ్రామం నుండి పెద్ద ఎత్తున బిజెపి నాయకులు, మహిళలు, యువకులతో భారీగా ర్యాలీగా బయలుదేరి పెద్ద తుప్పరలో ఏర్పాటుచేసిన నామినేషన్ సెంటర్ కు వచ్చి తన అనుచరులతో కలిసి నామినేషన్ పత్రాలు అందజేశారు. గ్రామంలోని పెద్దలు, యువకులు మహిళల ప్రతి ఒక్కరి మద్దతు తనకే ఉందని తాను సర్పంచిగా గెలుపొందడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

# నాగోల్ లో అఖిల భారత యాదవ మహాసభ

## "నల్లాల నవీన్ యాదవ్ కు ఆత్మీయ సన్మానం



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** నాగోల్ డివిజన్ పరిధిలోని శుభం కన్వెన్షన్ హాలో అఖిల భారత యాదవ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు చింతల రవీంద్రనాథ్ యాదవ్ ఆధ్వర్యంలో శనివారం ఆత్మీయ సన్మాన సభ ఘనంగా నిర్వహించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో అఖండ మెజారిటీతో విజయం సాధించి శాసనసభ్యుడిగా ఎన్నికైన నల్లాల నవీన్ యాదవ్ ను ఈ సన్మాన సభలో ఘనంగా సత్కరించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎం పీ అనిల్ కుమార్ యాదవ్, హాజరై సభకు విశేషాకర్షణగా నిలిచారు. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుండి యాదవ సంఘ నాయకులు, సోదరులు, అభిమానులు భారీగా హాజరై నవీన్ యాదవ్‌ను సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడిన నవీన్ యాదవ్ ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలుపుతూ. ఇంత అభిమానాన్ని చూపించి నన్ను గెలిపించిన ప్రజలందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు. ప్రజల అభిమానం, ఆశీర్వాదం నా విజయానికి ప్రధాన కారణం" అని అన్నారు. కార్యక్రమంలో యాదవ మహాసభ నాయకులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మల్కాపూర్ సర్పంచ్ అభ్యర్థిగా విజయలక్ష్మి

## -మద్దతుగా నిలిచిన గ్రామస్తులు



తాండూరు నవంబర్ 29 ప్రజా జ్యోతి:– తాండూరు మండలం మల్కాపూర్ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా గ్రామానికి చెందిన రావులపల్లి విజయలక్ష్మి తన నామినేషన్ పత్రాన్ని ఎన్నికల అధికారులకు సమర్పించినట్లు చెప్పారు. తన భర్త ఆర్ సి గౌడ్ ( చంద్రశేఖర్ గౌడ్) గ్రామ ప్రజల ఆశీస్సుల కోసం తనను గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా నిలబెట్టారని చెప్పారు. తనతో పాటుగా 12 మంది వార్డు సభ్యులు కూడ నామినేషన్ వేయడం జరిగిందని మా అందరి పైన గ్రామ ప్రజల ఆశీస్సులు ఉండాలని కోరారు. ఇట్టి కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు శంశోధిన్, మాజీ ఉప్ప సర్పంచ్ షేక్ హస్సేన్ పటేల్, ఆర్ సి గౌడ్ యువసేన సభ్యులు, రఘు గౌడ్, తదితరులు ఉనారు.

# కొత్లాపూర్ సర్పంచ్ అభ్యర్థిగా పట్లోళ్ళ చంద్రకళ



**తాండూరు నవంబర్ 29 ప్రజా జ్యోతి :-** తాండూరు మండలం కొత్లాపూర్ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా పట్లోళ్ళ చంద్రకళ, వార్డు సభ్యులుగా ఈడిగి కిష్టయ్య గౌడ్, చెవిటి లక్ష్మి, కుర్వ మహేశ్వరి, ఎండీ సలీం, ఎరుకలి బాలమణి, మేకలి లక్ష్మి, మరో ఇద్దరితో నామినేషన్ వేయించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా కొత్లాపూర్ శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం మాజీ చైర్మన్ సందీప్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేయాలనే లక్ష్యంతోనే గ్రామ సర్పంచిగా భరిలో ఉన్నామని చెప్పారు. గతంలో తాను చైర్మన్ గా ఉండి శ్రీ రేణుక ఎల్లమ్మ మాత ఆశీస్సులతో దేవాలయాన్ని అభివృద్ధి చేశానని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రదీప్ రెడ్డి గ్రామస్తులు మహిళలు ఉన్నారు

# నేటి నుంచి చేవెళ్లలో నామినేషన్లు షురూ

- 25 గ్రామ పంచాయతీ స్థానాలు
- 218 వార్డు సభ్యుల స్థానాలకు నామినేషన్లు
- చేవెళ్ల ఎంపీడీవో హిమబిందు





**చేవెళ్ల నవంబర్ 29(ప్రజా జ్యోతి):** చేవెళ్ల మండల పరిధిలో స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ల స్వీకరణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని చేవెళ్ల ఎంపీడీవో హిమబిందు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ... చేవెళ్ల మండలంలో మొత్తం 25 గ్రామపంచాయతీలకు, 218 వార్డు సభ్యుల స్థానాలకు నామినేషన్లు స్వీకరిస్తారని తెలిపారు. నామినేషన్ల ప్రక్రియ సజావుగా సాగేందుకు చేవెళ్ల మండలంలో 8 క్లస్టర్ గా విభజించినట్లు అందులో గుండాల, ముడిమ్యాల, చన్వెల్లి, న్యాలట ఖానాపూర్ ఆలూరు కౌకుంట్ల కమ్మేట సంబంధిత పంచాయతీలకు చెందిన అభ్యర్థులు ఆదివారం ఉదయం 10:30 నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు అభ్యర్థులు నామినేషన్ కు కావలసిన పత్రాలతో నామినేషన్ దాఖలు చేసుకోవచ్చన్నారు. నామినేషన్ ప్రక్రియ పారదర్శకంగా జరిగేలా అన్ని చర్యలు తీసుకున్నామని తెలిపారు.

# దీక్షా దివస్ తెలంగాణ ఉద్యమ మలుపు

## -డా. మెతుకు ఆనంద్







**వికారాబాద్ ప్రతినిధి, నవంబర్ 29(ప్రజా జ్యోతి):** వికారాబాద్ పట్టణం ఎన్నెపల్లిలోని జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన దీక్షా దివస్ కార్యక్రమంలో జిల్లా బిఅర్ఎస్ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డా. మెతుకు ఆనంద్, మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా డా. ఆనంద్ మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమాన్ని నిర్ణాయక దశకు తీసుకెళ్లిన సంఘటనల్లో ఆమరణ నిరాహార దీక్ష ఒక అపూర్వ ఘట్టమని పేర్కొన్నారు. "తెలంగాణ వచ్చుడో%ా% కేసీఆర్ సచ్చుడో, కేసీఆర్ తెలంగాణ జైత్రయాత్రో" అంటూ ప్రజల్లో జ్వాలలు రేపిన కే. చంద్రశేఖర్‌రావు దీక్షే రాష్ట్ర సాధన దిశను స్పష్టం చేసిందని అన్నారు. దీక్షా దినం తెలంగాణ ప్రజలకు చరిత్రాత్మక స్ఫూర్తిదినంగా నిలిచిపోయిందని, ఆ రోజే ఉద్యమ వేగం మారిపోయి రాష్ట్ర నిర్మాణానికి పునాది పడిందని ఆయన గుర్తుచేశారు. తెలంగాణ ఆవిర్భావం అనంతరం కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రం దేశంలోనే అభివృద్ధి శిఖరాలకు చేరిందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏర్పాటు చేసిన కేసీఆర్ చిత్రపటానికి నాయకులు పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం తెలంగాణ తల్లి చిత్రపటానికి పూలమాలలు సమర్పించి, తెలంగాణ అమర వీరుల చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఉద్యమంలో విశేష పాత్ర పోషించిన కొందరు తెలంగాణ కార్యకర్తలను వేదికపై సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిసి కమిషన్ మాజీ సభ్యులు శుభప్రద్ పటేల్, రైతుబంధు మాజీ జిల్లా అధ్యక్షులు రామ్ రెడ్డి, జడ్ పి మాజీ వైస్ చైర్మన్ విజయ్ కుమార్‌తో పాటు పట్టణ, మండల అధ్యక్షులు సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# యువత రాజకీయాల్లోకి రావాలి

**చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) నవంబర్ 29** : వికారాబాద్ జిల్లా చౌడపూర్ మండల కేంద్రంలోని గిరిజన విద్యార్థి సంఘం వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు శ్రీను నాయక్ యువత రాజకీయాల్లోకి ముందుకు రావాలని, రాజ్యాధికారం దక్కే వరకూ పోరాడాలని గిరిజన విద్యార్థి సంఘం వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు శ్రీను నాయక్ అన్నారు. శని వారం గిరిజన విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేసిన యువత ప్రభంజన సభకు ఆయన ముఖ్య రాజ్యాధికారం దక్కేవరకూ పోరాడాలి అన్నారు. మాట్లాడుతూ.. కేంద్రంలో రాష్ట్రంలో పెత్తందార్ల పాలన ఉన్నంత కాలం పేద ప్రజలకు న్యాయం జరగదు అన్నారు. కాబట్టి గ్రామంలో ఉన్నటువంటి యువత రాజకీయాలలో చురుక పాత్ర పోషించి తమదైన శైలిలో గ్రామ అభివృద్ధిలో భాగంగా గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దాలంటే కేవలం యువత తో మాత్రమే సాధ్యమవుతుంది అన్నారు. కాబట్టి యావత రాష్ట్రంలో దేశంలో ఉన్నటువంటి యువత రాజకీయాలలో రావాలని కోరరు శిరచుక్క మౌనం వహిస్తే మద్యం చుక్క రాజ్యమేలుతుంది మేధావులు మౌనం వహిస్తే మూరు?లు రాజ్యమేలుతారు కాబట్టి యువత మేలుకోండి రాజ్యాధికారం వైపు నడవండి రాజ్యాధికారం కోసం మన అభివృద్ధి



# కరన్ కోట్ గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా రాజ్కుమార్

## -మరో 14 మంది వార్డు సభ్యులుగా నామినేషన్



**తాండూరు నవంబర్ 29 ప్రజా జ్యోతి:-** తాండూరు మండలం కరన్ కోట్ గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా గ్రామానికి చెందిన రాజ్ కుమార్ తన నా మినేషన్ పత్రాన్ని ఎన్నికల అధికారులకు సమర్పించారు. అలాగే మరో 14 మంది వార్డు సభ్యులుగా నామినేషన్ పాత్రాలను సమర్పించినట్లు చెప్పారు. అందులో 11 మంది వార్డు సభ్యుల స్థానాలకు ఎవరు కూడా పోటీ చేయలేదని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన 11 మంది వార్డు సభ్యుల స్థానాలకు ఏకగ్రీవం అవుతాయని దీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శరణబసప్ప, నర్సయ్య గౌడ్, మాజీ ఎంపీటీసీ శివకుమార్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ జర్నప్ప, తదితరులు ఉన్నారు.

## మల్కాపూర్ సర్పంచ్ అభ్యర్తులు -ఎస్ విజయలక్ష్మి-ఎస్ పండరి

**తాండూరు నవంబర్ 29 ప్రజా జ్యోతి :-** తాండూరు మండలం మల్కాపూర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థులుగా మల్కాపూర్ మాజీ సర్పంచ్ విజయలక్ష్మి, ఎస్ పండరి లు ఎన్నికల అధికారులకు నామినేషన్ పత్రాలను సమర్పించారు. అలాగే వార్డు సభ్యుల స్థానాలకు కూడా పలువురు అభ్యర్థులచే నామినేషన్ సమర్పించామని చెప్పారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ ప్రజల సహకారంతోనే గ్రామ సర్పంచ్ అభ్యర్థులు పోటీలో ఉన్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మహిళలు పాల్గొన్నారు.

## జిన్గుర్తి సర్పంచ్ అభ్యర్థిగా ప్రవీణ్ గౌడ్



**తాండూరు నవంబర్ 29 ప్రజా జ్యోతి :-** తాండూర్ మండలం జిన్గుర్తి గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా గ్రామానికి చెందిన ప్రవీణ్ గౌడ్ తన నామినేషన్ పత్రాన్ని ఎన్నికల అధికారులకు సమర్పించినట్లు చెప్పారు. అదే విధంగా మరో 10 మంది వార్డు సభ్యుల స్థానానికి నామినేషన్లు సమర్పించామని గుర్తు చేశారు. వచ్చేనెల 11న జరిగే స్థానిక సంస్థల ఎన్నికలలో సర్పంచ్ పదవితో పాటు అన్ని వార్డు సభ్యుల స్థానాలను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో శామప్ప, శ్రీధర్,అజ్మత్ అలీ, ఎమ్మార్పీఎస్ నాయకుడు పి నర్సిములు తదితరులు ఉన్నారు.

## కేసారం పాఠశాలలో ఘనంగా మాన్వి జన్మదిన వేడుకలు



**మోమిన్ పేట్ నవంబర్ 29 (ప్రజా జ్యోతి)** వికారాబాద్ జిల్లా మోమిన్ పేట్ మండలం కేసారం గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థిని మాన్వి పుట్టినరోజు వేడుకలను ప్రత్యేకంగా, ఆహ్లాదకరంగా నిర్వహించారు. పాఠశాల ప్రాంగణం పిల్లల సందడితో, ఉత్సాహంతో కళకళలాడింది. పుట్టినరోజు సందర్భంగా మాన్వికి పాఠశాల సిబ్బంది ప్రేమగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాన్వి తండ్రి సుకు మార్ మాట్లాడుతూ,"పిల్లల మధ్య పుట్టినరోజు జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉంది. పిల్లలతో పాటు ఈ వేడుకను జరపడం మా కుటుంబానికి మరుపురాని సంఘట న" అని తెలిపారు. ఇంకా, ఇలాంటి చిన్న చిన్న వేడుకలు పిల్లల్లో స్నేహభావం, పాఠశాల పట్ల ఇష్టాన్ని పెంపొందిస్తాయని ఉపాధ్యాయులు అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, గ్రామ పెద్దలు, విద్యార్థులు పాల్గొని మాన్వికి ఆశీస్సులు అందించారు. చివరిగా పిల్లలు కేక్ కట్ చేసి ఆనందంగా గడిపారు. విద్యార్థుల ముఖాల్లో పొంగి పొర్లిన చిరునవ్వులు ఈ వేడుకకు ప్రత్యేక అందాన్ని తీసుకొచ్చాయి.

# కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులే విజయం సాధిస్తారు

## -ఏకగ్రీవ పంచాయతీలకు రూ 10 నుండి 20 లక్షల బహుమతి
## -తాండూర్ ఎమ్మెల్యే బీఎంఆర్





**తాండూరు నవంబర్ 29 ప్రజా జ్యోతి :-** వచ్చే నెల 11న జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులే అత్యధికంగా గెలుపొందడం ఖాయమని తాండూరు ఎమ్మెల్యే బుయ్యను మనోహర్ రెడ్డి భీమా వ్యక్తం చేశారు. శనివారం రోజు నామినేషన్ల చివరి రోజు కావడంతో తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై పలువురు సర్పంచ్ అభ్యర్థులకు మద్దతుగా నిలిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాండూర్ మండలం మల్కపూర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా జనార్దన్ రెడ్డి, సంగెంకలాన్ గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా భాగ్యలక్ష్మీ, కోత్లాపూర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా పట్టోళ్ళ లు నామినేషన్ పత్రాలను ఎన్నికల అధికారులకు సమర్పించారని చెప్పారు. ఈనెల 11న జరిగే ఎన్నికలలో ప్రజలందరూ కూడా మా వైపు ఉన్నారని చెప్పారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి పేద ప్రజలకు అండగా నిలిచిందని చెప్పారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే పార్టీ అభ్యర్థుల విజయానికి ప్రచార అస్త్రాలు అన్నారు. అలాగే తాండూరు నియోజక వర్గంలోనే అత్యధికంగా సర్పంచ్ స్థానాలు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు గెలుపొం దడం ఖాయమన్నారు. ఇప్పటికే అనేక గ్రామ గ్రామపం చాయతీ సర్పంచులుగా ఏకగ్రీవం కావడం కోసం అవకాశం ఉంద న్నారు. ఏకగ్రీవం అయినా గ్రామ పంచాయతీల అభివృద్ధి కోసం రూ. 10 లక్షల నుంచి రూ 20 లక్షల నిధులు అందజేస్తామని గుర్తు చేశారు. మెజార్టీ గ్రామాలలో ప్రతి పక్షాలకు అభ్యర్థులు లేక పోటీ నుంచి తప్పుకున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో రవి గౌడ్, డాక్టర్ సంపత్ కుమార్,జనార్దన్ రెడ్డి, రవి సిందే, రఘునందన్ రెడ్డి, బోయిని నర్సిములు,కిష్టప్ప, మౌలానా, తదితరులు ఉన్నారు.

# ఎలక్షన్ కోడ్ ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు

**చౌడాపూర్ మండల్ (ప్రజా జోతి) నవంబర్ 29** : వికారాబాద్ జిల్లా చౌడాపూర్,కులక్చర్ల ఎస్ఐ రమేష్ కుమార్ చౌడాపూర్ మండల ప్రజలందరికి గ్రామ పంచాయతీ ఎన్నికలు-2025ను స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా,శాంతియుతంగా నిర్వహించేందుకు ఎం.ఆర్.ఓ మనోహర్ చక్రవర్తి,వెంకటేశ్వర్లు బియన్ఎస్ఎస్ సెక్షన్ 164 (పూర్వం సిఆర్పిసి 144) ప్రకారం 25-11-2025 నుండి 17-12-2025 పోలింగ్ రోజు వరకు నిషేధాలు అమలు చేశారని కుల్కచర్ల ఎస్.ఐ రమేష్ కుమార్ తెలిపారు. ప్రజా వేదికల్లోనూ,సోషల్ మీడియా వేదికల్లోనూ ఇలాంటి చర్యలు పూర్తిగా నిషేధింపబడ్డాయి అన్నారు. ఓటుకు డబ్బు, బహుమతులు,మద్యం లేదా ఇతర ప్రయోజనాలు ఇవ్వడం-తీసుకోవడం చట్టపరంగా నేరం...ఎవరు ఇలాంటి చర్యలకు పాల్పడినా వారిపై కఠినంగా చట్టపరమైన చర్యలు తీసుకోబడుతాయి. అన్ని సోషల్ మీడియా గ్రూపుల అడ్మిన్లు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి. తగిన పర్యవేక్షణ లేకుండా గ్రూపుల్లో అశాంతికి దారితీసే సందేశాలు, వదంతులు, తప్పుడు ప్రచారాలు ప్రచారం కావడానికి వీల్లేదు. గ్రూప్‌లో పోస్ట్ చేసిన అనుచిత విషయాలపై గ్రూప్ అడ్మిన్ కూడా చట్టపరమైన చర్యకు గురవుతారు. ఎన్నికల కాలంలో అక్రమ మద్యం తయారీ,రవాణా,విక్రయం, వినియోగం పూర్తిగా నిషేధం అనికుల్కచర్ల మరియు చౌడాపూర్ మండలాల ఎస్సై రమేష్ కుమార్ తెలిపారు.



# ఎన్నికలను ప్రశాంతంగా జరుపుకోవాలి.

## మోమిన్ పేట్ ఎస్ ఐ అరవింద్ దుర్గం చెరువు గ్రామస్తులకు ఆహ్వాగాన చెప్పడం జరిగింది

**మోమిన్ పేట్ నవంబర్ 29 ప్రజా జ్యోతి )**

మోమిన్ పేట్ మండలంలో రాబోయే గ్రామపంచాయతీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని లిఎన్నికల ఆచరణ నియమావళి (ఎన్నికల కోడ్)లిను కఠినంగా అమలు చేస్తున్న మోమిన్ పేట్ పోలీసు శాఖ శనివారం రోజు దుర్గం చెరువు గ్రామంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమంను నిర్వహించింది. ఈ కార్యక్రమానికి నాయకత్వం వహించిన మోమిన్ పేట్ ఎస్సై అరవింద్ మాట్లాడుతూ, ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, శాంతియుతంగా సాగేందుకు ప్రతి గ్రామస్థుడు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నికల మయంలో నియమావళి ఉల్లంఘన జరిగితే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ఎస్సై అరవింద్ ప్రజలకు ముఖ్య సూచనలు వెల్లడించారు:డబ్బు, మద్యం లేదా ఎలాంటి ప్రలోభాలకు లోనవకుండా స్వేచ్ఛగా ఓటు వేయాలిఅభ్యర్థులు మరియు కార్యకర్తలు ఎన్నికల నియమాలు తప్పనిసరిగా పాటించాలిసామాజిక మాధ్యమాలలో అసత్య ప్రచారం, ద్వేషపూరిత పోస్టులు పెడితే కఠిన చర్యలు ఉంటాయని అన్నారుఎన్నికల సమయంలో శాంతి భద్రతలకు భంగం కలిగించే చర్యలు కఠినంగా ఉంటాయని వారిపై కేసు కూడా పెడతామని చెప్పారు గ్రామంలో అనుమానాస్పదంగా తిరిగేవారిపై వెంటనే సమాచారం ఇవ్వాలనీ తెలిపారు. పోలీసు అధికారులు గ్రామంలోని వచ్చినప్పుడు వారికి అవసరమైన సదుపాయాలు అందుబాటులో ఉంచాలని ఎస్సై చెప్పారు ప్రతి ఓటు విలువైనదని, గ్రామంలో ఎలాంటి పక్షపాతాలు ఉండకుండా సర్పంచ్ ఎన్నికలను ప్రశాంతంగా జరుపుకోవాలని అందరి సహకారం అవసరమని చెప్పారు. గ్రామస్థులు కూడా పోలీసుల సూచనలను స్వాగతిస్తూ శాంతియుత ఎన్నికల కోసం తాము సహకరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు మహేష్ మల్లేష్ ఏఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

